REGD. No HNL 18 ESTD. 1930 15-3-1991 శుక్రవారం రు. 1-50 పై

జమీన్ రైతు

సంపుటి: 63 సంచిక 11 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్

రాజీవ్ రాకకు ముందే కాంగ్రెస్ జాబితా సిద్ధం?

(హైదరాబాదు వృత్తాంతం)

వచ్చే 'మే' ఆఖరులో లోకసభకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 22వ తేదీన ఏ ఐ సి సి అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ తరఫున ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించబోతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన్ రెడ్డి ఇటీవలి ఢిల్లీ పర్యటనలో పనిలోపనిగా పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ ఇతర పార్టీ పెద్దలతో రాష్ట్రంలో ఎన్నికల వ్యూహాన్ని చర్చించి వచ్చారు. ఈ నెల 25వ తేదీలోగా పార్టీ తరఫున పోటీచేసే అభ్యర్థుల జాబితాను రూపొందించేందుకు వీలుగా 14 మంది సీనియర్ నాయకులతో పార్టీ ఎన్నికల కమిటీనికూడా ఏర్పాటు చేశారు. రాజీవ్‌గాంధీ రాష్ట్ర పర్యటనకు ముందుగానే ఈ కమిటీ సమావేశమై పార్టీ అభ్యర్థులను ఎంపికచేసి అధిష్ఠానవర్గానికి సిఫార్సు చేస్తుంది. ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ లోకసభ సభ్యుల్లో స్వల్పమార్పులు మినహా దాదాపు పాతవాళ్ళే ఉండే అవకాశాలున్నాయి.



మొదటి పెద్ద పరీక్ష మధ్యంతర ఎన్నికలు!

కానీ పదిహేను నెల్ల క్రితం సర్వస్వం ఒడ్డి నానాకంటాలుపడి గెల్చినవారి చాలామందికి యింతలోనే ఎన్నికలను ఎదుర్కోవాలంటే ధైర్యం చాలదు. లక్షలకొద్ది డబ్బుకావాలి! పనిచేసే మనుషులుకావాలి; రెండునెలల్లో నియోజకవర్గమంతా పలయ తిరిగి ప్రచారాన్ని పూర్తిచేసుకోవాలి; పోలింగ్ ఏర్పాట్లు గావించుకోవాలి. శాసనసభ ఎన్నికలతోటి పార్లమెంటు ఎన్నికలు కూడా జరిగితే ముప్పాతిక భారాన్ని శాసనసభ అభ్యర్థులు మోస్తారు. పార్లమెంటు ఒక్కదానికే ఎన్నికలు జరగడం వల్ల ఖర్చంతా నిర్ణయించబడిన అభ్యర్థి భుజస్కంధాలమీద పడుతుంది. ఆరేడు మందికలిసి పంచుకోవలసిన బాధ్యతను ఒక్కడే నిర్వర్తించవలసి రావడమనేది కష్టసాధ్యమైన విషయం. కాబట్టి కాంగ్రెస్ పార్టీగాని, మరేపార్టీ అయినాకాని పార్లమెంటుకు నిలబడమంటే సహజంగానే విపరీత ఉత్సాహాన్ని చూపించడంలేదు. పోటీచేయాలనేమాట అనుకుంటేనే వారి గుండెల్లో రైళ్ళుపరుగిడుతున్నాయి. పార్టీ సహాయపడవచ్చు. ఇతర విరాళాలు రావచ్చు. పార్టీనాయకులు ముఖ్యులు తిరగవచ్చు కాని ప్రచారం మొదలు పోలింగువరకూ శ్రద్ధాసక్తులతో, పట్టుదలతో పనిచేసే కార్యకర్తలను ఎక్కడి నుండి తెస్తారు? పోటీచేయాలనే అభ్యర్థులను ఎదుర్కొంటున్న పెద్దసమస్య ఇది.



అపోహలు, అపవాదులు, అనుమానాలు, ఊహాగానాలతో తల దిమ్మెక్కినా ప్రశాంతంగా ఆలోచించి ప్రశంసనీయమైన నిర్ణయం తీసుకొని పదవి హుందాతనాన్ని కాపాడిన

రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకటరామన్

రెడ్డ్యారు అభ్యర్థుల విషయమే తీసుకుంటే వారికి శాసనసభ అభ్యర్థులంటున

—కొరవ 7వ పేజీలో

దేశభక్తి, దాతృత్వం, సాహిత్య సేవల త్రివేణీ సంగమం

శ్రీ తిక్కవరపు రామరెడ్డి

[కాంగ్రెస్‌కు, స్వాతంత్ర్యోద్యమానికి మూలస్తంభంగా; స్వాతంత్ర్యానంతరం నెల్లూరులో కాంగ్రెస్ అధికార కేంద్రబిందువుగా వెలుగొందినవారు స్వర్గీయ తిక్కవరపు రామరెడ్డిగారు. అర్ధశతాబ్దంపాటు నెల్లూరు రహదారులన్నీ మూలపేటలోని ఆయన నివాసం "సుదర్శన మహల్"కు దారితీసేవి; రాజకీయ నాయకులు, సాహితీవేత్తలు, వివిధ రంగాలలోని ప్రముఖులు అందరూ అటే నడిచేవారు. విఖ్యాతులైన అ రామరెడ్డిగారి శతజయంతి 18 తేదీ నెల్లూరులో జరుగుతున్న సందర్భంలో ప్రచురింపబడుతున్న ప్రత్యేక వ్యాసం.—సం.]



శ్రీ రామిరెడ్డి తిక్కవరపు రామరెడ్డిగారు నెల్లూరుపట్టణ సమీప గ్రామమైన పొట్టేపాళెంలో 18.8.1891 వ తేదీ రైతు కుటుంబంలో జన్మించారు. కొంతకాలమైన తరువాత సింహపురిలో స్థిరనివాసమేర్ప రచుకొన్నారు. స్వయంకృషితో జీవితములో అనేకరంగాలలో విజయాన్ని సాధించారు. వారి జీవితం దేశభక్తి దాతృత్వము, సాహిత్య సేవల త్రివేణీ సంగమంగా వర్ధిల్లినది.

శతజయంతి నివాళులు

◆ ◆ ◆

పి. వి. రమణారెడ్డి

ఆయన అకుంఠిత దేశభక్తుడు, త్యాగశీలి. ఆయన కాంగ్రెస్‌వాది అర్ధశతాబ్ది స్వాతంత్ర్య సమరయోధుడు. 1917 లో లో జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ మహాసభకు హాజరైనారు. 1921 నుండి ఆయనకు నెల్లూరుజిల్లా కాంగ్రెస్‌తో అవినాభావ సంబంధమున్నది. కొంతకాలము స్వర్గీయ ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షులుగా, రామరెడ్డిగారు కార్యదర్శిగా వ్యవహరించారు. విదేశవస్తు బహిష్కరణోద్యమంలో ప్రముఖపాత్ర వహించారు. 1921 లో గాంధీగారు తన ఆంధ్రదేశ పర్యటనలో నెల్లూరు విచ్చేసినపుడు రామరెడ్డిగారి అతిథిగానుండి మూలపేటలోని వారి గృహానికి 'శాంతినికేతన్' అని నామకరణము చేసినారు. 1936 లో వారి సతీమణి సుదర్శనమ్మగారి మరణానంతరం కల్లూరు రామలింగారెడ్డిగారి సూచనమేరకు ఆ భవనంపేరు 'సుదర్శన మహల్'గా మార్పు చెందినది. 1923 లో తన కొడవలూరు మకాంలో ప్రతి జిల్లాకలెక్టర్ దేశభక్తుడైన రామిరెడ్డిగారికి దేశ ద్రోహపు నేరము

—కొరవ 10 వ పేజీలో



వికసించిన నవ్వుల పువ్వుల సత్ఫలితం "ప్రమోద"లో జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రిత్వం (1.4.90 తేదీ హైదరాబాదు విమానాశ్రయంలో రాజీవ్ - జనార్ధనరెడ్డి హాస్యవిలాసం

పినాకినీ తీరం

కొత్తసంవత్సరం ఏమితెస్తుందో?

మార్చి 17 తేదీ ఉగాది; పాతసంవత్సరానికి వీడ్కోలు, కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేరోజు. పొమ్మని చెప్పినా చెప్పకున్నా, రమ్మని పిలిచినా పిలువకున్నా అది పోతుంది పోతుందే, ఇది వచ్చేది వచ్చేదే! కాలం ఒకరికోసం, ఒకరి మాటకోసం ఆగదు; అనంతమై అవిరళ అక్షయచక్రం అది; నిరంతరం తనపని తాను చేసుకుంటూ పోతూనేవుంటుంది; ప్రభవలు అక్షయలు కాలానికి మనం ఏర్పరచుకున్న మజిలీలు; కాలం నిర్దేశించుకున్న గమనలక్ష్యం కాదు.

ప్రమోద పోతున్నది; ప్రజోత్పత్తి వస్తున్నది అదిపోయినా ఇదిపోయినా ఏమున్నది మార్పు, కొత్తమార్పు? మనుషులం మామూలే, బుద్ధులు మామూలే, నడక నాణ్యతలు మామూలే, స్థితిగతులు మామూలే, మన పరిసరాలు మామూలే, అంతా మామూలే, అంతా సర్వసాధారణమే! కాని పాతపోయి కొత్త వచ్చేటప్పుడు అదేమి ఇచ్చింది, ఇదేమి తెబోతున్నది? అని ముందు వెనుకలు దృక్కులుసారించటం, బేరీజువేసుకోవడం సాంప్రదాయం. దాన్నిబట్టి 'ప్రమోద' పేరు తగినంత మోదాన్ని కూర్చిందో లేదోగాని, 'ప్రజోత్పత్తి' మాత్రం భయంకరంగా సాక్షాత్కరిస్తున్నది; దేశాన్ని ఏ గోతిలో త్రోసిపోతుందోననే ఆందోళన కలుగుతున్నది.

'ప్రజోత్పత్తి' పేరుకు తగినట్లు కుటుంబనియంత్రణ చర్యలను తగ్గించేసి ప్రజోత్పత్తిని పెంచితే అది వేరే సమస్య. కాని దేశానికి మరలా అస్థిర ప్రభుత్వమేనా? లేదా, దేశ ప్రగతికి, లౌకికత్వానికి భిన్నమైన కొత్త రాజకీయ పార్టీకి అధికారం హస్తగతమవుతుందా? ప్రజానాయకులెవరైనా హత్యలకు గురియవుతారా? రాష్ట్రంలోకూడా ప్రభుత్వం మారుతుందా? ప్రజలకు శాంతి వుంటుందా? —ఏమోబాబు," ప్రజోత్పత్తి 'ఫలితాలు, ప్రత్యక్షంగా కంటిముందు కనపడుతున్న పరిస్థితి చూస్తుంటే గాభరాకలుగుతున్నది; ఏ అనర్థమూలేకుండా దేశానికి, ప్రజలకు సుఖశాంతులు ఆకాంక్షించడం, అందుకు చేతనైనంతగా దోహదం చెయ్యడంతప్ప మనం చేయగలిగిందేముంది?

• • •

'ప్రమోద' గాని మరేదైనాగాని సమష్టిగానూ వ్యక్తిగతంగానూ లాభనష్టాల మిశ్రమ ఫలితంగా వుంటుంది. దేశాన్ని పరిగణనకు తీసుకొని రాజకీయంగాచూస్తే 'ప్రమోద' ఒకరికి సంతాపాన్ని, మరొకరికి సంతోషాన్ని కూర్చలేదు. రాజీవ్‌గా వీ. పి. సింగ్, చంద్రశేఖర్‌ం సంతోష

—కొరవ 8 వ పేజీలో

ఇరాక్ యుద్ధంలో అధికంగా లాభపడింది అమెరికాయే!

అమెరికాతో ఆయుధపోటీకి సరితూగగలదేశం ఒక్క సోవియట్ రష్యానే! బ్రెజ్నెవ్ కాలంవరకు ఈ పోటీ కొనసాగింది. గోర్బచెవ్ వచ్చినతర్వాత పరిస్థితి మారిపోయింది. ఆయుధాలకంటే ముఖ్యంగా కమ్యూనిస్టుదేశాలలో వచ్చిన విప్లవాలతో రష్యా నైతికంగా బలహీనపడింది ఆర్థికంగా దిగజారిపోయివుంది. ఆగరాజ్యమని పేరేకాని, స్వంత ప్రజలకే బాలివంతతిండి సరఫరా చెయలేని దయనీయ పరిస్థితిలో పడిపోయింది. ఇంకోప్రక్క అంతఃకల్లోలాలు, రిపబ్లిక్‌ల తిరుగుబాట్లతో రష్యా అతలాకుతలమైపోతున్నది. ఈ అలుసు తీసుకొనే బుష్ ఇరాక్‌తో ఆటలాడాడు. గోర్బచెవ్ శాంతి ప్రతిపాదనలను గడ్డిపోచక్రింద త్రోసివేశారు.

ఇరాక్‌తో యుద్ధంవల్ల ప్రపంచంలోని వర్ధమాన దేశాలన్నీ ఆర్థికంగా అస్తవ్యస్తమైపోతే, అమెరికామాత్రం ఎంతో లాభపడింది. ఇరాక్‌తో యుద్ధం ప్రారంభించేనాటికి అమెరికాకూడా ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటూంది. రష్యాతో చెలిమివల్ల ప్రబలున్న యుద్ధవాతావరణం కనుమరుగై, ఆయుధాల క్రయవిక్రయాలు స్తంభించినాయి ఫలితంగా పలు ఆయుధ కర్మాగారాలు మూతపడే పరిస్థితి ఏర్పడింది. ఆర్థిక మాంద్యంవల్ల తపన నిర్మాణ సంస్థలు ఈగలు తోలుకుంటుండినాయి; నిరుద్యోగ సమస్య తీవ్రతరమైంది అప్పులభారం పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ విలువతగ్గి, జర్మనీ జపాన్ కరెన్సీలు బలపడుతుండినాయి. అమెరికాలోనే అమెరికా తయారుచేసిన కార్లుకొనేవారు దొరకనిపరిస్థితి ఏర్పడింది. ఈ దుస్థితినుంచి దేశాన్ని తప్పించడానికి జార్జి బుష్ కువైట్‌ను సాధనంగా వాడుకున్నాడు.

ఒక పథకం ప్రకారం ఇరాక్, కువైట్‌లలోని చెప్పుకోదగ్గ భవంతులన్నింటినీ కూల్చివేశారు. ఇప్పుడు వాటన్నింటినీ పునర్నిర్మించాలి. కువైట్‌ను పెదరించి, ఆ కాంట్రాక్టులన్నింటినీ అమెరికన్ కంపెనీలకే ఇప్పిస్తున్నాడు. వీటి విలువ కనీసం 100 బిలియన్ డాలర్లు. అంటే లక్షా 10 వేల కోట్లరూపాయలు. అంటే భారత ప్రభుత్వ బడ్జెట్ కంటే అధికం.

ఇంకొకప్రక్క అమెరికన్ ఆయుధ కంపెనీలు గ్రుడ్డుతి గేరేజులకు తమ పేట్రియాట్‌లు, క్రూయిజ్ క్షిపణులు, అవాక్స్ విమానాలు అరబ్‌దేశాలకు అమ్ముతున్నాయి. ఈజిప్ట్, టర్కీ, సౌదీ అరేబియా వంటి రాజ్యాలు తమ ఆయిల్ సంపదనంతటినీ వాటికోసం వెచ్చిస్తున్నాయి.

—కొరవ 10 వ పేజీలో

జమీన్ రైతు

మళ్ళీ ప్రజల తీర్పు

కేంద్రంలో అనిశ్చితస్థితి తొలగిపోయింది. లోక్‌సభ మధ్యంతర ఎన్నికలు ఖాయమైపోయాయి. సరిగ్గా రెండునెలల తర్వాత, మే 16 తర్వాత భారతీయ ఓటర్లు మరొకసారి తమ పాలకులను ఎన్నుకోబోతున్నారు. రాజకీయ నాయకుల స్వార్థానికి, పేదప్రజానీకం దేశఖజానాపై దాదాపు రెండువేలకోట్ల ఎన్నికల వ్యయభారం పడుతున్నది; భారతీయ ప్రజాస్వామ్యం అపహాస్యపు పాలౌతున్నది.

ప్రజాస్వామ్యానికి ఎన్నికలు హృదయస్పందన వంటివి. గుండె అధికంగా కొట్టుకున్నా, అసలు ఆగిపోయినా ప్రాణానికి ప్రమాదం ఏర్పడినట్లే- ఎన్నికలు జరగకుండా నిల్చిపోయినా, నియంత్రణలేకుండా ఎక్కువగా జరిగినా, ప్రజాస్వామ్యం పట్ల అపనమ్మకం ప్రబలుతుంది. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలలో ప్రభుత్వాలు కూలిపోయి మధ్యంతర ఎన్నికలు జరగాల్సిన దుస్థితి ఏర్పడనే ఏర్పడదు. కాని వారికి తీసిపోని ప్రజాస్వామ్య ప్రయత్నం కలిగిన భారతదేశంలో మాత్రం మధ్యంతర ఎన్నికలు మామూలైపోతున్నాయి. కేంద్రంలో రాజకీయ అస్థిరత్వం కారణంగా మధ్యంతర ఎన్నికలు జరగడం మనకిది మూడవసారి. 1972 లో సిండికేట్ బెడద తప్పించుకోవడానికి ఇందిరాగాంధీ ఎన్నికలను ప్రకటించింది; 1979 లో జనతావైఫల్యం మధ్యంతర ఎన్నికలకు దారితీసింది; ఇప్పుడు చంద్రశేఖర్ కూడా అదేదారి పట్టారు. ఈ మూడు సందర్భాలలోనూ గద్దెనెక్కిన నాయకులు, ప్రజలు తమపై వుంచిన విశ్వాసాన్ని వమ్ముచేసి, పదవీభ్రష్టులైనారు తప్ప- ప్రజలు చేసిన తప్పేమీలేదు. కాంగ్రెస్, కాంగ్రెసేతర వర్గాలుగా తమ ముందుకు రాజకీయపార్టీలు వచ్చినప్పుడల్లా భారతీయ ఓటర్లు ఇటుగాని, అటుగాని స్పష్టమైన తీర్పే ఇస్తున్నారు. కాంగ్రెస్ వాదులు ఎన్ని అవకతవకలకు పాల్పడినా, ఐదేళ్ళ అధికాలంలో వుండగల్గుతున్నారు. కాంగ్రెసేతరపార్టీలు ఐదండే ఐదునెలలు సైతం కుదురుగా వుండలేకపోతున్నాయి.

తమకు పరిపాలించే అర్హత, అనుభవం లేవని స్పష్టంగా తెలిసినా అధికారంకోసం అర్రులుచాచడం కాంగ్రెసేతర నాయకుల తప్పయితే, వారికి ఇంకొక అవకాశం ఇచ్చిచూద్దామనుకోవడం ప్రజలు చేస్తున్న తప్పు. ఇప్పుడు దేశం వున్న క్లిష్టపరిస్థితులలో ఎన్నికల భారం పైనబడడం మన ప్రజాస్వామ్యపు అపరిపక్వతను సూచిస్తున్నది.

కనీసం ఇకముందైనా ప్రజలు తమ తప్పులు గ్రహించి మసలుకోకుంటే, భారతదేశం ప్రపంచదేశాల ఎదుట నవ్వులపాలైపోతుంది. కేంద్రంలో అస్థిరత్వం వుంటే ఏ అంతర్జాతీయ ఆర్థిక సంస్థ కూడా సహాయం చేయడానికి ముందుకురాదు. ఐ. ఎం. ఎఫ్ వంటి సంస్థలు దీన్ని అలుసుగాతీసుకొని, అర్థంపర్థంలేని ఆంక్షలు విధిస్తాయి. ఆర్థికవ్యవస్థను నిలబెట్టడానికి ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టవలసిన పరిస్థితి కల్పిస్తాయి. ఇంకొకప్రక్క దేశం ఎదుర్కొంటున్న సమస్యలు అదుపుదప్పి, వెర్రితలలు వేస్తాయి. దేశాన్ని ఇటువంటి ప్రమాదం బారినుంచి తప్పించాలంటే, కేంద్రంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడాలి. అటువంటి ప్రభుత్వాన్ని అందించగల సమర్థత, అర్హత ఒక్క కాంగ్రెస్ పార్టీకితప్ప మరెవ్వరికీలేవని తేలిపోయింది. మధ్యంతర ఎన్నికలలో ఓటుదేయబోతున్న ప్రజలు ఈ వాస్తవాన్ని గ్రహించి తమ తీర్పును ప్రకటించాలి. తాము వేసే ఓటుతో దేశ భవితవ్యం ముడిపడివుందన్న నిజాన్ని అర్థంచేసుకొని ఓటుచేయాలి.

నిజానికి ప్రజల ఆగ్రహానికి గురికావలసినంత తప్పేమీ కాంగ్రెస్‌పార్టీ చేయలేదు. 1989 ఎన్నికలలో బోఫోర్స్ బూచిని సృష్టించి, పెడమార్గం పట్టిన పత్రికా యాజమాన్యాల సహకారంతో గోరంతలు కొండంతలుచేసి కాంగ్రెస్‌పట్ల, రాజీవ్‌గాంధీపట్ల ద్వేషభావాన్ని సృష్టించాయి ప్రతిపక్షాలు. కాని తామే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ బోఫోర్స్ కుంభకోణంలో అణుమాత్రం సాక్ష్యాధారాలు చూపించలేకపోయాయి. కేవలం కాంగ్రెస్ పార్టీని ప్రజలలో చులకనచేయడానికే ప్రతిపక్షాలు ఈ విషప్రచారం చేశాయన్న వాస్తవం ఇప్పుడు అందరికీ అర్థమైవుండాలి.

మళ్ళీ ఎన్నికలొచ్చాయి కాబట్టి, తిరిగి అటువంటి కుట్రలు కుత్సితవ్యూహాలు పన్నడం ద్వారా ప్రజల సానుభూతి పొందడానికి వారు ప్రయత్నంచేయడం సహజం. ఒకసారి ఆ మాయమాటలకు భ్రమపడిన భారతీయ ఓటర్లు, మరొకపర్యాయం వప్పులో కాలువేయరని మా నమ్మకం. తమకు సమర్థవంతమైన పరిపాలన అందించే ప్రభుత్వమేదో నిర్ణయించుకోగల వివేకం వారికుందని మా విశ్వాసం.

జమీన్ రైతు

14-3-1941

14 పేజీలు అణా

వి. ఆర్. కాలేజి విద్యార్థి సంఘం

నెల్లూరు విద్యార్థి సంఘమునకు పర్వతరెడ్డి బాలిరెడ్డిగారు తిరిగి అధ్యక్షులుగా 24 ఓట్ల వ్యత్యాసముతో ఎన్నుకొనబడిరి.

నెల్లూరుజిల్లా సత్యాగ్రహం

నెల్లూరులో

నెల్లూరు రంగారెడ్డిగారు (బొమ్మారెడ్డి కేమరెడ్డిగారి కావమరది) నెల్లూరు టవునులో బస్సుస్టాండువద్ద మార్చి 11 వ తేది ఉదయం 10 గంటలకు సత్యాగ్రహం చేసిరి. ప్రథమంలో శ్రీ కోలాలత్తిన చిన్నయ్యగారు కాంగ్రేసు ఆశయములను గురించి, గుమిగూడిన 500 మంది ప్రజలకు ఉపన్యసించిరి. పిదప, పుష్పమాలాలంకృతులైన సత్యాగ్రహి యుద్ధవ్యతిరేక నినాదములు పల్కగానే, అరెస్టుచేయబడి, డిప్టీకలెక్టరుకోర్టులో హాజరుపెట్టబడగా, కేసు విచారణ 11 గం. 20 నిలకు ప్రారంభించబడెను. అప్పుడు సబిన్స్పెక్టరు కాంకోటా రెడ్డిగారు సాక్ష్యంలో ముద్దాయికి 30 40 వేల ఆస్తి వున్నదని, యుద్ధవ్యతిరేక నినాదాలు చేసినారని చెప్పిరి. ముద్దాయి క్రాసు చేయలేదు. కేసు ఒప్పుకున్నారు. రెండునెలలు కఠినశిక్ష, 300 రూ. జుల్మానా కట్టకపోతే మరి రెండునెలలు శిక్ష విధించబడింది. మొదట సీ క్లాసు అని మేజిస్ట్రేటు చెప్పినాడు గాని, మళ్ళీ ఆలోచించి బి క్లాసు

50 ఏళ్ల క్రితం ఈ వారం

అన్నారు. అతర్వాత ముద్దాయిని సబ్‌జైలుకు పంపితే, బి క్లాసుకనుక మాకక్కరలేదని జైలధికార్లు వాపసు చేయగా, టవున్ స్టేషనులోనే రంగారెడ్డిగారు వుంచబడిరి.

అరవభూమి రామచంద్రారెడ్డి

వీరు 15 రోజులు రిమాండులో నుండి మార్చి 11 తేదిన ఉదయం 11 గంటలకు కోవూరు సబ్‌జైలునుండి విడుదల చేయబడి, నెల్లూరు వచ్చి సత్రంవద్ద సభలో సత్యాగ్రహ ఉపన్యాసం చేశారు.

సత్యాగ్రహము

కద్దెపూడి వెంకటనారాయణరెడ్డి, వసంతరావుగారి తరఫు 16 తేదిన వేణారెడ్డి శ్రీనివాసులురెడ్డి 20వ తేది, కోవి ఉరవయ్యనాయుడు 21 వ తేదిన సత్యాగ్రహం చేసెదరు.

నెల్లూరు ముచ్చట్లు

మొన్న లేడీ పేయర్స్ మీటింగులో ఎప్పుడూ కొల్లహాటలు మాట్లాడని పి. వి. కృష్ణయ్యగారి వాక్యాలు పొరపాటే నండి!

• • •

ఆ మీటింగులోనే తమిసనిక్కు విశ్వాసరాహిత్యంతో తీసివేయించే అధికారం వుందా లేదా అని కస్తూరి రాజగోపాలరావు, విశ్వనాధరావుగారల వివాదపక్ష విషయం సెక్షన్ 10 సి. ఖ్లాజులోకౌన్సిలుకు అధికారంవున్నదండి.

• • •

8 తేది మున్సిపల్ మీటింగులో దుర్వాసమహర్షి పుత్రుడు అన్నదేవం రామిరెడ్డి ఎగిరి గంతులేసి వైస్‌చేర్మెన్ బల్లగుద్దడం చాల అసహ్యంగా వున్నదండి

రాజామొహిద్దీన్ కాంట్రాక్టు బిల్లులనుగూర్చి ఆ వోనరబిల్ శ్రీ సవ్యంగా రెండుమాటలు ఆన్సర్ చేయలేని అసమర్థతను మేము ఒప్పుకోము డీ.

మీటింగు చేపలబజారు మాదిరిగా వుంది. ఒకరి తర్వాత ఒకరు మాట్లాడేది నేర్చుకోవలెనండి.

మనల్ని పాలించుకునే సమర్థతే మనకులేదా?

రెండువందలసంవత్సరాలు బ్రిటిషువారి చెప్పుచేతులలో వుండిన మనం, ఎందరో నాయకుల త్యాగఫలంగా సంపాదించుకున్న స్వాతంత్ర్యాన్ని పాడుచేసుకుంటున్నాం. స్వాతంత్ర్యంవచ్చిన నలభై ఐదు సంవత్సరాల తర్వాత సవ్యమైన పాలన చేసుకోలేని అసమర్థులుగా వున్నాం. దానికి మన అసమర్థతను వెల్లడి చేసుకొంటున్నాం. ఏమిటీ ఘోరం? ఎక్కడుందీలోపం? మననాయకులెందుకింత బలహీనులై పోతున్నారు? నెహ్రూ, ఇందిరాగాంధీల తర్వాత జాతీయస్థాయిలో ప్రజలను ప్రభావితం చేయగల నాయకులు ఎవరూ ఉద్భవించకపోవడమే ఈ దయనీయస్థితికి కారణమేమో!

రాజీవ్‌గాంధీ మొదట్లో బాగానే పనిచేశాడు. చివరికొచ్చేసరికి ప్రజలు ఆశలు, నెరవేర్చలేకపోయాడు. వి.పి.సింగ్ మూర్ఖత్వంతో, చేతకానితనంతో తాను భ్రష్టపట్టడమేకాకుండా, దేశాన్ని అతలాకుతలం చేశాడు. చంద్రశేఖర్ చూస్తే స్వంత మెదడు వాడకుండా, పరాన్నజీవి మాదిరి ప్రవర్తించి, పరువుతీశాడు. ఈ నాయకులే మళ్ళీ ఎన్నికల్లో ముందుకు వస్తున్నారు. వీరిలో ఎవరిని ప్రజలు నమ్మాలి? ఎవరికి పరిపాలన అప్పచెప్పాలి? భారతదేశానికి ఎందుకింత దుస్థితి?

గూడూరు — ఎ బాలసుబ్రహ్మణ్యం

బోసుబొమ్మకూ మోక్షం కల్గించండి!

నెల్లూరులో గాంధీవిగ్రహాన్ని పునః

జమీన్

ప్రతిష్టించారు, సంతోషం. అయితే సుభాష్‌చంద్రబోసు బొమ్మకూడా అంతే దుర్భాగ్యపరిస్థితిలో వుంది. విగ్రహం నెలకొల్పినవారిందికనీసం రంగువూసేనాధుడు లేడు. ఈ విగ్రహం దాత స్వర్గీయ గర్లం సుందరరామిరెడ్డి కస్తూరిదేవి విద్యాలయంలోని గాంధీవిగ్రహంకూడా ఆయన నెలకొల్పిందే.

దేశంకోసం గాంధీమహాత్మునితో సమానంగా తన జీవితాన్ని త్యాగం చేసిన సుభాష్ బోసును సముచితరీతిలో స్మరించుకోవడం, ఆ నేతను గౌరవించడం మన ధర్మం. మునిసిపల్ పాలకులు, వదాన్యులైన దాతలు పూనుకొని ఈ బొమ్మకు పూర్వవైభవం తేవాలని మనవి.

నెల్లూరు — జి. సుధీర్‌కుమార్

ప్లేటు ఇడ్లీ పది రూపాయలా?

ఎక్కడో ఏ స్టార్ హోటల్‌లోనో ప్లేటు ఇడ్లీ పదిరూపాయలకమ్మితే ఆశ్చర్యంలేదు కాని, నెల్లూరులోని హోటళ్ళలో అంత ఖరీదుపెట్టి ఇడ్లీ తినాలంటే పొడలేమైపోవాలి!

నెల్లూరు మీదుగా తిరుపతివెళ్తూ, పొగతోటలోని ఒక కాఫీ హోటల్‌లో టిఫిన్ చేయాలని ఆగాం; ఏమున్నాయని అడిగితే స్పెషల్ ఇడ్లీ అన్నారు. ఎంత స్పెషల్ అయినా ఇడ్లీ ధర ఎంతుంటుందిలే అను

— తరువాత 7 వ పేజీలో

'ప్రజోత్పత్తి'లో దేశానికి శని!

నూత్నవత్సర సమష్టి సాధారణ ఫలితం

ప్రజోత్పత్తి అనబడు సంవత్సరములో ప్రజాపతి సంవత్సరము అనబడు ప్రత్యేక గ్రంథములందు ప్రజాపతి యనియు, ప్రజోత్పత్తి అనియు వ్యవహరించబడినది. తెలుగు సంవత్సర వారాధిపతియు; మేష మిథున కటక తులా ధనుర్మకర సంక్రమణ వారాధిపతులను; ఆర్ద్రికార్తె ప్రవేశ వారాధిపతియు కలిసి నవనాయకులుగా సంవత్సరాధిపతులుగా గ్రంథము చెప్పుచున్నది. ఈ సంవత్సరము నవనాయకులలో ఐదు మంది శుభులు, నలుగురు పాపులు ఉండుటను పరిశీలిస్తే ఆర్థిక పరిస్థితి బాగుగ పెరుగుటను, మారణహోమము కావ గలదు. ఫలితాలు మరియు ప్రకృతి వైపరీత్యాలు కలుగును.

స్వయంపాకుల శ్రీనివాసులు ఎం. ఎ.

వైరములు పెరుగును శుభులైన నాలుగు గ్రహముల కారణముగ గత సంవత్సరం వలెనే సమృద్ధిగ వర్షము కురియును.

వర్షలగ్న జగల్లగ్న ఫలితము

సంవత్సరారంభ లగ్నము మిథునమై శని గురువులిద్దరు సమసప్తక స్థానము లందుండుట దోష సంకేతము. దీని ఫలితముగ తీవ్ర ఆర్థిక దుస్థితి కలుగును. రాజకీయ అనిశ్చింత స్థితి దేశమున నెలకొనును. ఈ స్థితి మార్చి 17 నుండి జూన్ చివరవరకూ కొనసాగును. జూన్ నెలలో కుజ గురువుల కలయిక వలన సమస్యలు ఉత్పన్నమగుట మరింత దోషము. ఆ నెలలోగాని జూలై ఆగస్టు లలోగాని రాజకీయ హత్యలు, ప్రజా సైనిక ఘర్షణలు జరగవచ్చును. వర్ష లగ్నమునందలి గ్రహస్థితిబట్టి వరదలు తుఫానులవల్లను, ప్రేలుడు ప్రమాదముల వల్లను నేర ప్రవృత్తి పెరుగుటవల్లను జన నష్టము కలుగును. ఆర్థికాభివృద్ధి కార్యము లందు అవకతవకలవల్ల సంక్షోభములు కలుగవు. జూన్ - నవంబరు నెలలమధ్య కోర్టులకు ప్రభుత్వమునకు న్యాయపరమైన పేచీలు కలుగగలవు. గురు బుధ శుక్రులు అయినవలన దేశ రాజకీయము లందు పెద్దమార్పులు జరుగగలవు. అన్ని రాష్ట్రనాయకత్వములు మార్పుగ మార్పులు గలవు. మొత్తముమీద సంవత్సరమున మూడుభాగములు పెక్కు సమస్యలు మార్పులు జరుగగలవు.



రోటరీగ్రూప్ స్టడీ ఎక్ఛేంజి ప్రోగ్రాంక్రింద 18 లేది అస్ట్రేలియాకు బయలుదేరి పోయిన బృందం. ఎడమవైపునుండి రెండవవాడు బృందం నాయకుడు డి బి కె. రెడ్డి (నెల్లూరు) తక్కిన సభ్యులు- వీరు దేవేంద్రరెడ్డి (బీదర్), డాక్టర్ ఇ ఆర్. సిద్దేష్ (ధాంత్‌గిరి), శ్రీధర్ గణపతిభట్ (హరిహర్), డాక్టర్ మహంకాళి శివకుమార్ (నెల్లూరు), డి. రామస్వామి సుబోత్ (ఒబోని).

ఆర్ద్ర కార్తె ప్రవేశము

22.6.91 తేదీ శనివారం రాత్రి 7-30 గంటలకు ఆర్ద్రకార్తె ప్రవేశం. ఈ సమయమునగల గ్రహస్థితినిబట్టి వర్షములు సమృద్ధిగానుండును. రైతులకు వ్యవసాయము లాభదాయకముగనుండును.


—తరువ 11 వ పేజీలో

ఒకవైపు
సమృద్ధిగా వర్షాలు,
పంటలు-
మరోవైపు
దుర్భిక్ష సూచన-
ధాన్యం, లోహాల
ధరలు పెరుగుతల

దేశ రాజకీయాలలో పెద్దమార్పు-
ప్రభుత్వ అస్థిరత- అన్ని రాష్ట్రాలలో
నాయకత్వాల మార్పు- రాజకీయ
హత్యలు- ప్రభుత్వాలు, న్యాయస్థానాల
మధ్య పేచీలు-ఆర్థిక దుస్థితి-
విద్రోహచర్యలు, మానవ మారణహోమం-
వాహన ప్రమాదాలు-రోగాలు-వరదలు,
తుఫాన్లు, ప్రేలుళ్లు, నేరప్రవృత్తులవల్ల
జననష్టం—

నాలుగు గ్రహములు శుభులు. రాజు, మంత్రిత్వములు సూర్యునికి. సేనాధిపత్యము శనికి లభించినందున; సూర్య శనులు పరస్పర శత్రువులగుటవలన ప్రజలలో ద్వేషభావములు ప్రబలును. ప్రభుత్వ నిర్వహణయందు అనిశ్చిత పరి

పంటలు బాగుగపండును రస వస్తువులు, నల్లటి ధాన్యములు, ఫలముల దిగుబడి బాగుండును లోహముల ధరలు పెరుగును. వస్త్రముల ధరలు పెరుగుదల తక్కువ.



జననం : 22-9-1960
మరణం : 19-8-1987

● సంస్మరణ ●

నా మనుమరాలు

డాక్టర్ కమల

స్వర్గస్తురాలై 19-8-91 తేదీకి నాలుగు సంవత్సరాలైనది.

చతుర్థ వర్ధంతి సందర్భంలో సంస్మరిస్తూ

తాత-అరుగుంట సుందరరామరెడ్డి
మరియు కుటుంబసభ్యులు.

ముఖ్యమంత్రి జనార్దనరెడ్డి నెరవేర్చిన వాగ్దానం

హైదరాబాదు సిటీ తరహాలో నెల్లూరుకు ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్

చేస్తానన్నపని సైలెంట్‌గా చేసిచూపించేయడం జనార్దనరెడ్డి స్పెషాలిటీ. కాలి కేస్తే మెడకి, మెడకేస్తే కాలికి చుట్టే, ఫైళ్ళతో ఫుట్‌బాల్ ఆడుకునే అధికార యంత్రాంగంలో కాగితాలచేత రన్నింగ్ రేస్ చేయించే విద్యసైతం జనార్దనరెడ్డిలో జీర్ణించుకపోయిన కళ! ముఖ్యమంత్రిగా ఆ సమర్థత మరీ అచ్చెరువుకొల్పేరీతిలో వ్యక్తమౌతున్నదిప్పుడు. జనవరిలో ఆయన తొలిసారిగా నెల్లూరువచ్చినప్పుడు జిల్లా పోలీసు యంత్రాంగం కొన్ని కోర్కెలు కోరింది. తమకు చాలినంత సిబ్బంది, వాహనాలు సమకూరిస్తే తప్ప పనిచేయలేమని విన్నవించింది. మాటల్లో కాకుండా, కాగితాంపై స్పష్టమైన వివరాలతో నివేదిక పంపమని వారిని ఆదేశించారాయన. అధికారులు తదనుగుణంగా తమకోర్కెల జాబితా సిద్ధంచేసి ప్రభుత్వానికి సమర్పించారు.

మామూలుగా అయితే ఈ కాగితాల కట్టలు సంబంధిత అధికారుల టేబిళ్ళపైకి పోయేసరికి, కనీసం ఆరునెలల వ్యవధి పట్టేది. వాటిపై పరిశీలన, వివరణలకు సర్క్యులేషన్ వగైరాల తంతుకు సంవత్సరాలే కావలసివచ్చేది. కాని నివేదిక చేరిన ఇరవయ్యంటే ఇరవై రోజులలో, జిల్లా అధికారులడిగిన కోర్కెలన్నింటికీ మంజూరు పత్రాలు నెల్లూరు చేరిపోయాయి. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీసుశాఖలో ఇంతటి రాకెట్ స్పీడుతో మంజూరైన పోలీస్ స్టేషన్లంటూ వుండివుండవని అధికారులే ఆశ్చర్యపడిపోతున్నారు. జిల్లాకు కొత్తగా మంజూరైన వసతులివి. ఒక ఐ పి ఎస్ అధికారి నేతృత్వంలో నెల్లూరు రూరల్ సబ్‌డివిజన్; ఒక ఇన్స్‌పెక్టర్ ఆధ్వర్యంలో టౌన్ ట్రాఫిక్ ప్రత్యేక విభాగం; ఇన్స్‌పెక్టర్ స్థాయి అధికారితో సహా బాలాజీనగర్‌లో 6 నంబరు పోలీసు స్టేషన్; కావలికి కొత్త పోలీస్ స్టేషన్; వీటన్నింటిలో దాదాపు రెండువందలమంది సిబ్బంది నియామకం

నెల్లూరు రూరల్ సబ్‌డివిజన్‌కు శ్రీ ఎం. గోపీకృష్ణ ఎ. ఎస్. పి. గా నియమితులైనారు. ఇప్పుడు నెల్లూరు డి. ఎస్. పి క్రిందవుండే గ్రామీణ ప్రాంతాలతో పాటు, కావలి డి ఎస్ పి పర్యవేక్షణలోని కోవూరు, అల్లూరు, విడవలూరు, దగదర్తి వగైరా ప్రాంతాలను రూరల్ డివిజన్‌లో చేర్చారు, నెల్లూరు డి ఎస్ పి క్రిందవుండిన మనుబోలును గూడూరుకు మార్చారు.

నెల్లూరు ట్రాఫిక్ సర్కిల్ ఏర్పాటు అనేది, టౌన్‌లోని పౌరులకు వరప్రసాదమే హైదరాబాద్, విజయవాడ, నగరాల పట్టణాలలో మాత్రమే ఇప్పటివరకు ఈ సర్కిళ్ళున్నాయి. ఈ స్టేషన్‌లో ఒక సర్కిల్ ఇన్స్‌పెక్టరు, ముగ్గురు సబ్ ఇన్స్‌పెక్టర్లు, ఇద్దరు ఎస్ ఐలు, 12 మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 60 మంది కానిస్టే

—తరువ 8 వ పేజీలో

సింహపురి

డాక్టర్లులేని కలిచేడు మైకా ఆస్పత్రి

కార్మికసంక్షేమ కార్యక్రమాలు ఎంత ముఖ్యమైనా, అవి నీతిమంతమైనా వారి అధ్యక్షంలోని సంస్థలు ఎట్లా నిర్వీర్యమైపోతాయో తెలుసుకోవడానికి కలిచేడు మైకా ఆస్పత్రిని చూస్తే చాలు. దురదృష్టమేమిటంటే, వర్తిస్తున్న మైకా సంక్షేమ సంస్థ అధికారి శ్రీ బి. సత్యనారాయణరావుకు పై రెండు అవలక్షణాలూ వున్నాయనిచెప్తారు. అందువల్ల సంస్థ పనితీరును చర్చించుకోవడం అనవసరం.

ఆస్పత్రి వరకు చూసినా, ఒకప్పుడు నెల్లూరు హెడ్‌క్వార్టర్స్ తర్వాత జిల్లాలో ఇదే పెద్ద ఆస్పత్రిగా వుండేది. ఒక లేడీ డాక్టర్‌తో కలిపి ముగ్గురు డాక్టర్లుండే వారు. కాని ఇప్పుడు ఒక్కరంటే ఒక్కరు కూడా లేరు. సివిల్ సర్జన్ డాక్టర్ వర్దిరాజు పేరు కనిపిస్తున్నది. కాని, ఆయన ఉద్యోగం కలిచేడు. కాపురం నెల్లూరు కావడంతో ఆస్పత్రికి అరుదుగా కాని రావడంలేదు. డాక్టర్లకు రావలసిన జీతభత్యాలు సక్రమంగా చెల్లించక, తగిన వసతి చూపించక ఉదాసీనతతో వారు ఉద్యోగాలువదలి పారిపోతున్నారట. కొందరు రాజీనామా చేస్తుంటే, ఇంకొందరు సెలవుపెట్టి బదిలీలు చేయించుకుంటున్నారు. లేడీడాక్టరు మూడుసంవత్సరాల నుంచి లేకట. ఫలితంగా స్థానిక స్త్రీలు పడే బాధలు అన్నిన్నికావు. ఎక్స్‌రే ప్లాంట్ చెడిపోయి కూడా రెండుమూడేళ్ళు కావస్తున్నది.

స్కూళ్ళ పరిస్థితి అంతే. సగంమంది అయ్యవార్ల కాపురం నెల్లూరులో. వారు తీరిక దొరికినప్పుడు స్కూలుకుంటున్నారు.

మ్యాట్రనమ్మ మహంకాళిగా మారిపోయింది!

జిల్లా వార్తలు

రెండు స్కూళ్ళలో హెడ్మాష్టర్లు వ్యర్ధుగా వున్నారు. వారి స్థానంలో వేరేవారిని నియమించలేదు. నిట్స్నిండెనీ పర్యవేక్షించాల్సిన అధికారి శ్రీ సత్యనారాయణ ఏనాడు కూడా కలిచేడుకు రావడంలేదు. కార్మికుల సంక్షేమంతో ముడిపడిన సంస్థ అను ఇంత నిర్లక్ష్యం చేయడం తగునా?

రాపూరు హాస్టల్ విద్యార్థినులు ఆవేదన

ఎక్కడో నారాయణపేటలో జరిగే అకృత్యాల గురించి మాట్లాడుతున్నారు. అక్కడి మీ కళ్ళెదుటే, మహంకాళి వంటి మా మ్యాట్రనమ్మ మమ్మల్ని పెట్టే బాధలు పట్టించుకోరేమిటని నిలదీసి అడుగుతున్నారు రాపూరు హాస్టల్ విద్యార్థినులు. తమ హాస్టల్‌లో జరిగే అకృత్యాల గురించి వీరు మొదట జిల్లా గిరిజన సంక్షేమాధికారికి విన్నవించారు. ఈ విద్యార్థులతో మ్యాట్రనమ్మ మరీ మండిపడి, పిల్లలందరినీ ఒకరోజంతా పస్తుపెట్టిందట. చివరకు ఆ పిల్లలు తెగించి పత్రికలవాళ్ళ దగ్గర తమబాధలు మొరపెట్టుకున్నారు.

ఈ హాస్టల్‌లో పిల్లలను పశువులుగా చూస్తున్నారు. మాంసాహారం వాసనచూసి కొన్నినెలలైపోయింది. కొబ్బరిమాసె కలికానికికూడా కన్పడదు. బియ్యం, పప్పు దినుసులు పిల్లలముందే కడిశిసీళ్ళపేరుతోనో, మరొక సాకుతోనో వెంటనే తరలివెళ్ళిపోతున్నాయి. వయస్సుపైబడిన బాలికలకుకూడా పైటలు ఇవ్వటం లేదు పైపెచ్చు తన్నలాధికారులువచ్చినపుడు తమలో కొందరిని బాధపడక సుఖంకోసం పంపడానికి ప్రయత్నిస్తున్నారు... ఇవీ ఆ విద్యార్థినులు చేస్తున్న ఆరోపణలు. కాని మాట్రిన్ శ్రీమతి వరలక్ష్మి వీటన్నిటినీ అభాండాలని కొట్టిపారేస్తున్నది. కొత్తగావచ్చిన వంటమనిషి శ్రీమతి లీలావతి తనపై కక్షతో పిల్లలను రెచ్చగొట్టి ఈ ఆరోపణలు చేయిస్తున్నదన్నది ఆమె ఆరోపణ. వీరిలో ఎవరు చెప్పేది నిజమో, ఎవరిది అబద్ధమో తెల్పుకోవడం కష్టంగావుంది. అధికారులు మాత్రం మాట్రిన్‌ను తప్పించి హాస్టల్ బాధ్యతను వేరొకరికి అప్పజెప్పారు. విచారణంతా మామూలే!

డిల్లీలో నెల్లూరు ప్రతిష్ట నిలిపిన కావలి విద్యార్థి!

బోగోలు ఇఒను మాగాణిమానిక పంపరూ, ప్లీజ్!

ఆరోపణలు పక్కనపెట్టి వాస్తవాలు విచారిస్తే-పిల్లలు చెప్పేవంత తీవ్ర పరిస్థితులు హాస్టల్‌లో నెలకొనివున్నట్లు కన్పించడంలేదు అల్లని మేట్రిన్ పవిత్రురాలని చెప్పలేము విచారణజరిపే అధికారులెవరైనా, కొంచెం లోతుగా తవ్వుతుఅవిపి, పిల్లలు నిజం చెప్తున్నారా లేక ఎవరైనా ప్రేరేపించి చెప్పిస్తున్నారా అన్న కూపీని బయటకు లాగాలి. లేకుంటే హాస్టళ్ళలో తమ పిల్లలను పెట్టడానికి తల్లిదండ్రులు భయపడతారు అది చివరకుపిల్లలభవిష్యత్‌కే ప్రమాదంగా పరిణమిస్తుంది హాస్టళ్ళలో వుండే విద్యార్థినులపట్ల చులకనభావం ఏర్పడుతుంది.

—తరువాయి 7 వ పేజీలో

పెండ్లిండ్లు

వీరాంటో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టరుగా వున్న నెల్లూరు జన్మభూమి కాలనీవాసి శ్రీ పి. సుందరరామిరెడ్డి కుమార్తె శివ (బి.ఎస్‌సి); కావలి. శ్రీ పి. వీరారెడ్డి కుమారుడు, ఉదయగిరిలో అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా వున్న ఆదిరెడ్డి బి. టెక్ వివాహం మార్చి 8 తేది నెల్లూరు టి. టి. డి. లో జరిగింది.

• • •

నెల్లూరు మూలపేటవాసి, ఆంధ్ర ప్రభుత్వ రిటైర్డు జాయింట్ సెక్రటరి మాజీమంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అంతరంగిక కార్యదర్శిగా పనిచేసిన శ్రీ పాటూరు బలరామరెడ్డి కుమారుడు సుబ్బారెడ్డి; మోమిడి. సుందరరామిరెడ్డి కుమార్తె సుమ వివాహం 8 తేది నెల్లూరు శ్రీనివాసమహల్‌లో జరిగింది.

• • •

కావలి జవహర్ భారతి తెలుగు అధ్యయన శాఖాధిపతి, నిరంతర పరిశోధనాశీలి డాక్టర్ జె. వి. సుబ్బరాయుడు పుత్రిక యశోధర ఎం.ఎస్‌సి.; విశాఖపట్నం. కీ. శే. సోమయాజుల వెంకట సత్యనారాయణ పుత్రుడు, డెట్రాయిట్ (అమెరికా) లోని ఫోర్డ్ కంపెనీలో ఇంజనీరుగా వున్న డాక్టర్ గోపీచంద్ ఎంటెక్, పిహెచ్ డి. వివాహం మార్చి 7 తేది కావలికోని వరుణస్వగృహంలో జరిగింది.

• • •

రాముడు పాళెం. శ్రీ కొండా రామసుబ్బారెడ్డి కుమార్తె ఆండాళవి శ్రీ శివారెడ్డి మేనల్లుని కుమార్తె స్వరూప; జంగాలకారి కంట్రిగ - శ్రీ కాటంరెడ్డి జానకిరామరెడ్డి కుమారుడు మధుసూదనరెడ్డి బి.ఎస్‌సి వివాహం 7 తేది నెల్లూరు టి. వి. ఎస్. కళ్యాణసదనంలో జరిగింది

• • •

గూడూరు. శ్రీ నారపరెడ్డి వెంకటరామరెడ్డి కుమారుడు మహీధర్; కాలిరెడ్డి పాళెం. శ్రీ బుర్లా శ్రీనివాసులురెడ్డి సోదరి శ్రీలక్ష్మి కళ్యాణం 7 తేది గూడూరు వి. ఎస్. ఆర్. కమ్యూనిటీ హాలు లో జరిగింది

• • •

నెల్లూరు వరి పరిశోధనాస్థానం అధిపతిగావుండి, ఫార్మర్స్ ఫోరం సంస్థాన్ని నెలకొల్పి, రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించిన సేవాసక్తుడు, ప్రస్తుతం తిరుపతి టిసెప్స్ సైన్సెస్‌తో పనిచేస్తున్న శ్రీ టి. వెంకటేశ్వరరెడ్డి కుమారుడు కార్తీక పాండురంగారెడ్డి; గుంటూరు. రామకృష్ణ

—తరువాయి 7వ పేజీలో

ఆరవ వర్ధంతి



మా అభివృద్ధికి, అత్యున్నతదశకు కారకులు

బద్రి మల్లికార్జునయ్యగారు

వ్యవస్థాపకులు : శ్రీ మల్లికార్జున ఇంజనీరింగ్ కంపెనీ-నెల్లూరు

శ్రీ మల్లికార్జున రైస్‌మిల్, నవాబుపేట-నెల్లూరు

పరమపదించి **16-3-91** తేదికి (ఫాల్గుణమాసం అమావాస్య) తేదికి ఆరు సంవత్సరాలు పూర్తి అయినవి.

మా కుటుంబ శ్రేయస్సుకు తన జీవితాన్నే త్యాగంచేసిన ఆ భగవత్ స్వరూపుడు మా హృదయాలలో చిరస్మరణీయులైనారు.

వారి ఆరవ వర్ధంతి సందర్భంగా వారి పవిత్రాత్మకు భగవంతుడు శాంతిచేకూర్చాలని అశ్రుపూరిత నయనాలతో ప్రార్థించుచున్నాము.

కుమారుడు : బద్రి రాధాకృష్ణమూర్తి

మనుమడు : బద్రి హరిబాబు

మరియు కుటుంబ సభ్యులు.

నెల్లూరు చలచ్చిల్లి

విహర్మకుడు

అన్నీ దొంగనోట్లుకాదు!

ఎక్కడో కలువాయిలో దొంగ పది రూపాయల నోట్లు పట్టుకోవడంతో, అన్ని నోట్ల పది రూపాయల నోటును చూస్తూనే దొంగ దేమోనని భయపడుతున్నారు. నెల్లూరు టవున్‌లో కూడా కలవరంవుంది.

పదిరూపాయల నోట్లలో పాతవి కొత్తవికూడా వున్నాయి; రెండింటికీ కొన్ని తేడాలు వున్నాయి. ముఖ్యంగా 'రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా' అనేది పాతనోట్లలో ఇంగ్లీషులో ప్రముఖంగా వుండేది; ఇప్పుడు ఆ స్థానాన్ని హిందీ ఆక్రమించి, ఇంగ్లీషు దాని క్రిందకు పోయింది. ఇటువంటి మార్పులే మరి కొన్ని. అందువల్ల మంచినోటును చూచి నకిలీ అని గాభరపడకండి!

శతజయంతి

తిక్కవరపు రామరెడ్డిగారి శతజయంతి సభ 18 తేది సాయంత్రం 6.30 గంటలకు టవున్‌హాలులో జరుగుతుంది. ఈ సందర్భంలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారు మహాకవి దాక్టర్ జో... ..భీమన్న గారిని రూ 5000 లతో సత్కరిస్తారు వర్ధమాన సమాజం— కవిత్రయజయంతి సంఘంవారు ఈసభలో పాల్గొనవలసిందిగా అందరినీ ఆహ్వానిస్తున్నారు.

కాంగ్రెస్ వర్కర్ల సభ

17 తేది సా. 4గం. ఇందిరాభవన్‌లో కాంగ్రెస్‌వర్కర్ల సమావేశం, కార్యకర్తలందరూ తప్పక పాల్గొనాలని జి. కాం. అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి కోరుతున్నారు

బుజబుజనెల్లూరు రామోత్సవాలు

24 నుండి 29 తేదివరకు జరుగుతాయి; 28 తేది కళ్యాణం భక్తులందరికి ఇదే 'రామదాసు' శ్రీ రమణయ్య పిలుపు.

మాగుంట సుధాకరరెడ్డికి అనారోగ్యం

సంపదలోనేకాక, స్నేహపాత్రతలోనూ కలేవరైన సహృదయ యువకుడు, సిగర్స్ మాగుంట సుధాకరరెడ్డి స్వల్పగుండెపోటుకుగురై మద్రాసు అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు ఇప్పుడు స్వస్థత చేకూరింది

గిరిజన స్త్రీని చెరిచే యత్నం - చర్యలేదా?

పట్టపగలు, జనం రామందాడిగా తిరిగే రోడ్డుప్రక్కన ఒక గిరిజన యువతిని చెరచడానికి ప్రయత్నంజరిగితే పట్టించుకునేవారేలేరు. నెల్లూరు రూరల్‌మండలం, పొర్లిపాళెం గ్రామశివార్లలో, పుల్ల తోటకు కాపలాగా గుడిసెవేసుకొని బ్రతుకుతున్న ఒక గిరిజన స్త్రీని ఆదేగ్రామానికిచెందిన చెంచయ్య అనే వరప్రకుమానభంగం చేయడానికి ప్రయత్నించాడట అమె ప్రతిఘటించేసరికి, నోట్లో గుడ్డలుకుక్కి, చీరవిప్పి, నగ్నంగావించి ఎర్రటి ఎండలో రోడ్డుపైన ఈడ్చుకొనిపోతుండగా ఆదేసమయంలో అదారిన పోతున్న ఆ గ్రామసర్పంచ్ ఈ దారుణాన్నిచూసి, పదిమందినిపిల్చి, వాణ్ని తరిమేసి ఆ యువతిని రక్షించారట ఆ

జాతి పోలీసుకేసునూ నా పెట్టారు. పట్టపగలు ఇంత ఘోరమైన యువతిని ఇంత పబ్లిక్‌గా అవమానించిన ఆసామిన్ని పోలీసు ఇంతవరకు అరెస్టు చేయలేదు. అతను గ్రామంలోనే తిరుగుతూ స్థానిక నాయకుల అండతో ఆ పేదరాలిని భయపెడుతున్నారట ఎస్ పి. గారూ - ఈ అన్యాయం మీ దృష్టికి వచ్చిందా? ఇప్పటికైనా ఆదుర్మార్గుణ్ని పట్టి కఠినంగా శిక్షించండి!

ప్రారంభ విరమణలు

ఈనవార్డులో మంజూరైన పనులు చేపట్టనందుకు నిరసనగా 12 తేది నిరాహార దీక్షకు కూర్చున్న మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ నరసింహులు గారి బ్రతిమ...

..లాడుకొని అరోజు సాయంత్రమే విరమించారు. వార్డు నెలకొల్పాలనిద ఎన్ని సంవత్సరాలకు, ఎన్నిదినాలకు శ్రద్ధగలిగిన గౌడ్ గారికి!

తిక్కవరపు రామరెడ్డి లే అవుట్ అన్నా ఔ గౌడ్‌గారు— అక్కడ లైట్లు లేవు, రోడ్లులేవు. వేసవిలో జావులు ఎండిపోతే నీళ్ళు గతిలేదు ఈ ప్రాంతంలో కాపురంవుండే వారందరూ విద్యావంతులు, వుద్యోగులు, గ్రామాలనుండి వచ్చి స్థిరపడిన రైతాంగం. వీరిసంగతి టరమ్ పూర్తికాబోతున్న ఈ సమయంలోనప్పు, ఇంతకుముందు గౌడ్‌గారికికూడా పట్టలేదు!

నీటిమట్టం

కలిగిరి రిజర్వాయరు	19	6 అ
సర్వేపల్లి ,,	10	8 అ
నెల్లూరు చెరువు	15	4 అ

నెల్లూరు బజారు

మిలగొలుకు 9872 (పాతవి)	2400-00
,, క్రొత్తవి	1750-00
- 9874	2500-00

రాజీవ్

(మొదటి పేజీ తరువాయి)

తిరిగి గెలవడమో, ఓడిపోవడమో తెలుసు గాని స్వతంత్రంగా పనిచేసుకోగల్గిన శక్తి వారిలో ఎక్కువమందికి వుంటదు. పార్టీ ప్రలోభాలు, నాయకుల మోజులు లేకుండా వుండాలని, లేక పార్టీ కార్యకర్తల్లో వర్గపోరు వల్ల పంతాలు వచ్చి నప్పుడుగాని విజయ్వరు అభ్యర్థులను ఎన్నికలను తేగావడం సులభతరంకాదు. రేపు జరగబోయే మధ్యంతర ఎన్నికలలో ఏపార్టీ ప్రభంజనమూలేదు. ఏ నాయకుని పట్ల వ్యక్తిగ్యామోహమూలేదు. అందువల్ల విజయ్యేవు అభ్యర్థులంటే ఎవ్వరికీ పట్టని వారిక్రింద లెక్క. అతిగాక పార్టీ నాయకుల నిర్వాకం ప్రవర్తనవల్ల ప్రజలలో ఎన్నికలంటే ఒకరకమైన ఏవగింపుకూడా వుంది.

రాష్ట్రంలోని పార్టీలలో బలంగావుండేవి కాంగ్రెసు, తెలుగుదేశం. 1989 ఎన్నికల్లో కాంగ్రెసుకు మువ్వులు తొమ్మిది, తెలుగు దేశంకు రెండు,మజ్లీసుకు ఒకటి వచ్చాయి. రెండు కమ్యూనిస్టు పార్టీలు, బి జె పి లకు ఒక్క సీటూలేదు. పార్టీలన్నిట్లో ఓ టర్ల ఆలోచనతో, దూరదృష్టితో వ్యవహరించే ట్లుండే కాంగ్రెస్‌కే అనుకూలత వుండాలి. ప్రతిపక్షపార్టీల అతుకుల బొంత ప్రభుత్వాల బ్రతుకు అర్థంతరం అనేది ఒకటికి పదిసార్లు ఋజువైపోయింది. ఇప్పుడు చంద్రశేఖర్ ప్రభుత్వం ఆ కారణంగానే పతనమైంది. కాంగ్రెస్ ఒక్కటే సుస్థిర ప్రభుత్వాన్ని ఇవ్వగలదని ప్రతిపక్ష పార్టీలే ఒప్పుకొంటాయి. కాని ఓటర్లు ఇంతలోతుగా ఆలోచించి ఓటు చేస్తారా? వివేకాన్ని ప్రదర్శిస్తారా?

ముఖ్యమంత్రి 39 కాదు, ఈసారి నలభై రెండు సీట్లూ సాధించాలని పిలుపు నిచ్చారు; ఆ లక్ష్యం, ఆ పట్టుదల ఆయనకు వుండవలసిందే. కాని కాంగ్రెస్ వున్న స్థానాలనైనా నిలబెట్టుకోగలదా లేదా అనేది ఇంతముందుగా చెప్పడం కష్టం. వున్నవి పోగొట్టుకోకుండా లేనివి తెచ్చు కున్నదానికంటే గొప్ప! తెలుగుదేశం మొహరింపు చాల ఎక్కువగావుంది. 'గెల్చే అభ్యర్థి' సూత్రంమీద వ్యక్తుల అన్వేషణ జరుగుతున్నది; చావుబ్రతుకుల సమస్యగా పోరాడుతున్నది; తన రాజకీయ భవిష్యత్తు తన పార్టీ భవిష్యత్తు ఈ ఎన్నికమీద ఆధారపడివుందని ఎన్టీఆర్ భావిస్తున్నారు; నిశ్శంకోచ ధోరణిని వదలి మిత్రపక్షాలతో సామరస్యంగా సర్దుబాట్లు చేసుకొని కాంగ్రెస్‌మీదకు హుంకరించ బోతున్నారు. తెలుగుదేశం వి పి సింగ్ గారి నుదల కమిషన్ ఆయుధంతో ఎన్నికలలోదిగుతుంటే, ఎవరితో పొత్తులేకుండా 'అయోధ్య' అంశతో మితిమీరిన విశ్వాసంతో స్వతంత్రంగా ఎక్కువ స్థానాల్లో బి. జె. పి. పోటీ చేయబోతున్నది.

మే మొదటివారంలోకాని పార్టీల అవకాశాలనుగూర్చి అంచనా వేయలేము. ★



జిల్లావార్తలు
(8వ పేజీ తరువాయి)

ఎన్ సి సి లో కావలి విద్యార్థి ప్రతిభ

కావలి జవహర్ భారతి కాలేజి బి కాం విద్యార్థి బేతిరెడ్డి సాయిరాం (20) జనవరి 26 తేదీ రిపబ్లిక్ దినోత్సవాలలో ఎన్‌సిసి క్యాడెట్‌గా పాల్గొని పలు బహుమతులు సాధించుకొని వచ్చారు.

ఢిల్లీలో ఆ రోజు జరిగిన కవాతులో సాయిరాం పాల్గొన్నారు. ఆ తర్వాత అక్కడే జరిగిన సాంస్కృతికోత్సవాలలో నోటోత్సాన్స్ స్టేజ్ దాయిద్యాలలో తన ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రపతి వంటి ప్రముఖులను తన్మయులను చేశాడు. ఈ కార్యక్రమాలన్నింటిలో సాయిరాంకు పలుబహుమతులు లభించాయి. ఒక బంగారు పతకం, ఒక వెండి పతకం, వెండి కప్పు ఒకటి, రు 1500 ల నగదు బహుమతి, 10 వేలు విలువచేసే ప్రత్యేక కుస్తుల బహుమతులుగా పొందితిరిగి వచ్చారు. వీటన్నిటికంటే విలువైన బహుమతి- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రుల వ్యక్తిగత ప్రశంసలతోపాటు, వారితోకలిసి ఫలహారగించే గౌరవం పొందడం సాయిరాం ఎం ఆర్ ఓ గా ఇటీవలే రిటైరైన శ్రీ బేతిరెడ్డి శేషయ్య కుమారుడు కావలి వారి స్వగ్రామం. రాష్ట్రస్థాయిలో జరిగిన 8 స్క్రీనింగ్ టెస్టులలో విజేతగా ఎ పిక్తై, ఢిల్లీ ప్రదర్శనలకు వెళ్ళాడు సాయిరాం. జాతీయ స్థాయిలో నెల్లూరు జిల్లా ప్రతిష్ట పెంచిన ఆ విద్యార్థిని, అతనికి అంతమంచి శిక్షణ ఇచ్చిన ఎన్ సి సి ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ ఎ బి పి మనోహర్‌లను మనసారా అభినందిస్తున్నాం.

బోగోలు పంచాయితీ ఇ.ఓ.ను ఒకసారి చూడాలనివుందట!

"మా గ్రామ పంచాయతి కార్యనిర్వహణాధికారిగారిని ఒకసారి చూడాలని వుంది. మీకెవరికైనా కన్పడితే ఒకసారి మావూరికి వచ్చిపొమ్మని చెప్తారా, ప్లీజ్" అని అడుగుతున్నారు బోగోలు గ్రామస్థులు.

ఈ ఇ.ఓ. గారి కాపురం నెల్లూరట. ఎప్పుడో చుట్టపుచూపుగానప్పు బోగోలుకు రావడంలేదట. వచ్చినాకూడా 'స్వలాభం' వుండేపనులుతప్ప ప్రజలకుపయోగపడే పనులేవి పట్టించుకోవడంలేదట. సర్పంచ్ గారూ అయన్ను ఏమీ చేయలేక పోతున్నారట. పై అధికారులకు ఫిర్యాదుచేసి, ఆ కాగితాలు చెత్తబుట్టపాలౌతున్నాయట. మా ఇ.ఓ. గురించి మా గ్రామానికిచ్చి, గ్రామానికుపయోగపడే పనులు చేయించండి మహాప్రభో అని వేడుకుంటున్నారు గ్రామస్తులు. జిల్లా పంచాయితీ అధికారులు గారు ఈ గోడు విన్తారా? ★

పెండ్లిండ్లు
(6వ పేజీ తరువాయి)

రెసిడెన్షియల్ స్కూలు ప్రిన్సిపల్ శ్రీ బి వెంకటరెడ్డి కుమార్తె రమాదేవి పరిణయం 7 తేది గుంటూరులో జరిగింది.

• • •

సినీ జర్నలిస్టుగా జమీంరైతు సంపాదక వర్గంలో జీవితాన్ని ప్రారంభించి, చిత్రనిర్మాణరంగానికి తరలివెళ్ళి, అనతి కాలానికే దర్శకులైన ప్రతిభాశాలి, నెల్లూరీయుడు శ్రీ అమంచర్ల వెంకట శేషగిరి రావు తనయ శశికళ, ఎం ఎ; గుంటూరు-త్రైత్ హెల్త్ పోస్టుమాస్టరు శ్రీ తురగా ధనంజయరావు తనయుడు, మద్రాసు- లక్ష్మీవిలాస్ బ్యాంక్‌లో ఆఫీసరుగా వున్న వెంకటరమణ, ఎం. ఎస్‌సి. పరిణయం 7 తేది నెల్లూరు ఆంధ్రసభలో జరిగింది.

• • •

మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ పర్లకొండ ఆనందాచారి రెండవ కుమార్తె మల్లీశ్వరి; సౌత్‌మోపూరు-శ్రీ గుడిపాటి సుబ్బాచార్యులు ఆచార్యులు కుమారుడు మల్లికార్జునరావు.

మూడవ కుమార్తె హైమావతి; తూర్పు కంభంపాడు-శ్రీ తెలుగురాయపురం మల్లయ్య ఆచార్యులు మేనల్లుడు ముద్దు వెంకటేశ్వర్లు వివాహాలు 7 తేది నెల్లూరు వినాయక హాలులో జరిగాయి. జగమెరిగిన ఆంధ్రపత్రిక విలేఖరి శ్రీ పి రాజయ్య కార్యనిర్వహణలో!

• • •

కోవూరు- శ్రీ వాకాటి తిరుపాలు పుత్రిక ప్రసన్నలక్ష్మి, బి కాం; కడప జిల్లాలక్ష్మీపాలెం- రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ శ్రీ మెంటా శ్రీనివాసులు కుమారుడు రంగప్రసాద్, ఎం ఎస్, ఎం ఐడి, ఎం. ఫిల్. వివాహం జాకీర్‌నగర్‌లోని వెంకటనర్సయ్య ల్యాగరాజ కళ్యాణ మండపంలో 7 తేది జరిగింది.

• • •

నిజామాబాద్ వాస్తవ్యురైనా, నెల్లూరుతో స్నేహ, బంధుత్వాలు గల్గిన పారిశ్రామిక వేత్త, ఆర్మూర్‌లోని ఇందూర్ కెపాసిటర్స్ అధినేత శ్రీ కె. గంగారెడ్డి, శ్రీమతి నరసింహకుమారిల తనయ సంయుక్త; తాల్లికొండ- ఎల్ లక్ష్మీకాంత్‌రెడ్డి కుమారుడు హనుమంతరెడ్డి వివాహం 7 తేది ఆర్మూర్‌లోని జంబి హనుమాన్ దేవాలయంలో జరిగింది ★

జనవాణి
(8వ పేజీ తరువాయి)

కాని ఆర్టీసి బస్సుల్లో ప్లేటు వదిరూపాయలని చేసారు, తెలియక అర్ధరూపాయి ఇచ్చిన పాపానికి తక్కువిచ్చి, జయాతపర్లూ, నెల్లూరు వచ్చి టిక్కెట్టు, కాదా ఇంతంతరోట్లు పోలీసు మేనేజిమెంట్ స్పెషల్‌బస్సుల విషయం పట్ల శ్రద్ధ తీసుకోవాలని బస్సులో ప్రయాణించే వారు ఇలా జరగకుండా జాగ్రత్తపడతారని!

విజయవాడ — బి. శివరావు

ప్రకటన

ఇందువలన అందరికీ తెలియజేయునది ఏమనగా: నారమ్మకు వున్నం పెంచల రెడ్డి కుమారుడు రాజాకృష్ణా డికి నాకు మనస్పర్ధలు కారణాలు వున్నవి. సదరు రాధాకృష్ణారెడ్డి నాకిదివరకు వుండినపుడు నా ఆస్తి లాలాను పత్రములు ఓలవంతముగ నావద్దనుండి తీసుకున్నాడు. ఎన్ని పర్యాయములు అడిగినా, నాకు వాటిని యివ్వలేదు. నన్ను అన్యాయి పెట్టాలనే దురుద్దేశ్యముతో ఇవని చేసినాడు. నా ఆస్తి గురించి అతను ఇతరులతో ఏమైనా లావాదేవీలు చేసిన ఎడల అవి నన్ను బద్ధపరచవని తెలుపడమైనది.

వి. సోమిరెడ్డి
బోగింటరాజువారిపేట, తప్పలాజువారిపేట
నెల్లూరు-1.

కావలి డి॥ ము॥ కోర్టులో
S. C. No. 23/90


స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా -వాది
షేక్ నన్నెబి -ప్రతివాది

To
షేక్ నన్నెబి, W/o అల్లావుద్దీన్
పిండుమూరు

పై నెంబరున వాది నీపై దావావేయగా నీకు నోటీసు నిమిత్తము 25-3-91 తేదీ వాయిదా వేయబడియున్నది. కనుక నీవు ఆరోజుపగలు 10-30 గంటలకు పైకోర్టులో హాజరై నీకుగల ఆక్షేపణలను తెల్పుకోవలసినది లేనియెడల నీపరోక్షముందు తీర్మానించబడును.

-యస్. మహదేవరెడ్డి
వాది అడ్వొకేటు

ఉత్తరక్రియలు



ఆర్. వి. రత్నం
రత్నం బస్ స్టోర్స్
సంతపేట-నెల్లూరు.

జననం : 9-11-1938
మరణం : 6-3-1991

మా తండ్రి
రాతికింది వెంకటరత్నంగారు
6-3-91 తేది మమ్ము తీరని దుఃఖసాగరమున ముంచి స్వర్గస్థులైనారు. వారి ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థిస్తున్నాము.

21-3-91 తేది గురువారం వైకుంఠసమారాధన నెల్లూరు ఆచారివీధిలోని క్లాత్‌మర్చంట్స్ అసోసియేషను నందు జరుగును.

రాతికింది వెంకటశరత్ చంద్ర-కుమారుడు
హిమబిందు-కోడలు
కుమారులు : వెంకటకృష్ణప్రసాద్
వెంకటమధుసూదనరావు
వెంకటశ్రీధర్ (శీను)
భార్య- శ్రీమతి రాతికింది సుశీల

శివారెడ్డి పద్యాలు

చంద్రశేఖరన్న!
కాశీరామునితో దమ్ముంటి వసేర
సీటు తీసి, చంద్రశేఖరన్న!
ఎన్ని ఓట్లు కేవు ఎవరువి గ్యారంటీ
పొలిటిక్సు నీకు వద్దులెన్ల!

ఎన్ని లాసే పెడితే
ఎన్నికోట్లు నమ్మకున్న ఎవరికి ఏ
మున్నది పారించేది
నన్నడిగితే శివిపోని నంకటరన్నా!

కలతలు

కలతలుండవచ్చు కాంగ్రెసు పార్టీలా
లోటుపాట్లు ఎన్నో కాటుమాటు,
వేలుపెడితే వినపూస రాలేదు
బొవకారు ప్రజల కన్నిదెలుసు!

పట్టులెట్టి సైకిపైకి యెక్కిస్తారు
ఎక్కినాక ప్రజలు, ముక్కడిల్లి
సాకిరెడ్డి దిగినాక కేదిస్తారు
యికోకరకముల్యాతి యీ దివాల్లా!

రాజీవగాంధి

రాజీవగాంధి ఆంధ్రరాష్ట్రమ్ము యెలపావ
ట్యాడుసేయ దలచినాడు, అన్న
వార్త పత్రికల్లోవచ్చింది అదజాచి
ఒప్పిగంతులేశ వృద్ధనిని!

పినకెన్ని నీకు తెలిదించి త్త,
పల్లెపూలమాల పెట్టివేత్త.
మంచిసెత్తకవంత గాభారాకొస్తె
దాగసెలవద్దు కాలవిదితె!

సంపూర్ణ అక్షరాస్యత

రాలకాలమైంది ఏఁజూడి ఆ ఆ
నేర్చుకోని దద్దినేలమీద
అక్షరాస్యులంట అధికార్లు అయ్యోర్లు
దూరకొయిన లోకెల్లో

అస్తిపాస్తులున్న ఐశ్వర్యమెంతున్న
అంతో యింతో చదువు అవసరమ్ము
చదువులేకపోతె సంఘమ్ము గుర్తిదు
లెక్కతెలియదు పెద్దలిక్కు ప్రాబ్లమ్!

చదువులేనివాడు సాపాటురామన్న
విద్యలేనివాడు వింతపశువు
క్రింద లెక్క మీద మందుకురావాలి
ఇంకాకాస్త నష్టమేమీలేదు.

అక్షరమ్ము సృష్టికాధారభూతమ్ము
అక్షరము పునాది అది అనాది
అక్షరమ్ము బ్రహ్మ అ తోటపాతుల్ని
తరచిచెప్ప ఎవరితరముకాదు

పడుగుపాడు గ్రామపంచాయతీ

టెండరు నోటీసు

ఆర్ ఒ సి నెం. 38/91 తే॥ 13.3.91

నెల్లూరుజిల్లా కోవూరు మండలం పడుగుపాడు గ్రామపంచాయితీలో 1991-92 సంవత్సరమునకు ఈ దిగువ వస్తువులు సరఫరా చేయుటకుగాను సీల్డు టెండర్లు కార్యనిర్వహణాధికారి గారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని తేది 25-3-91 సోమవారం మధ్యాహ్నం 3 గంటల వరకు తీసుకొనబడును ఆరోజున మధ్యాహ్నం 3-30 గంటలకు హాజరకాబడిన టెండరుదారుల సమక్షమున సదరు టెండర్లు తెరవబడును. టెండరు దాఖలు చేయకోరువారు ఆయా ఐటములకు ఎదురుగా నిర్ణయించిన ధరావత్తు ఆఫీసునందు చెల్లించి రసీదు పొంది టెండరుకు జతపరచవలయును. మిగిలిన వివరములు ఆఫీసు పనిదినమున పనివేళలందువచ్చి తెలుసుకొనవచ్చును. టెండరుదారుడు పంచాయితీకి కావలసిన వస్తువులు మా కార్యాలయంవద్దకు తమ స్వంతఖర్చులతో చేర్చవలయును

వ. స.	వివరము	ధరావత్తు
1)	స్టేషనరీ సామానులు	50/-
2)	ఎల్.ఎఫ్. పుస్తకములు మరియు ఫారములు	25/-
3)	గొట్టపుబావులకు సంబంధించిన విడిభాగములు	50/-
4)	డీప్‌బోర్ వెల్స్ (ఇండియా మార్కు II) విడిభాగములు	25/-
5)	వాటరు సప్లయికి సంబంధించిన విడిభాగములు	50/-
6)	వాటరు సప్లయి పైపులైనులకు ఏర్పడిన లీకులు బాగుచేయుట	25/-
7)	వాటరు సప్లయికి సంబంధించిన గొట్టపుబావులు (చెడిపోయినవి) పెకిలి మరల బోరు వేయుట (కూలీతోసహా)	25/-
8)	ఎలక్ట్రిక్ మోటార్లకు రీవైండింగుచేయుట (కాలిపోయిన వైరుతో మరియు వైరు లేకుండా ఖరీదు) మరియు పంపు బేరింగులు వగైరా వస్తువులతో రిపేర్లు చేయుట	25/-
9)	పబ్లిక్ హెల్తు సిబ్బందికి యూనిఫారం సరఫరా చేయుట	50/-
10)	పబ్లిక్ హెల్తు సిబ్బందికి ఎండుగడ్డి, తవుడు, తెలకలు సరఫరా చేయుట	25/-
11)	పబ్లిక్ హెల్తు వస్తువులు : సున్నము, బ్లీచింగు పౌడరు, గమాక్సిన్ B.H.C. 50% ఫినాయిలు, టెంకాయ చీపుర్లు, గంపలు, గెడలు, కాలువపారలు వగైరా వస్తువులు సరఫరా చేయుట	25/-
12)	గ్రామపంచాయితీ ఏరియాలో పబ్లిక్ హెల్తు సిబ్బంది ప్రోగు చేసిన చెత్తా చెదారము కంపోస్టు యార్డుకు తోలుటకు రోజువారి బాడుగపై ఎద్దుల బండి ట్రాక్టరుతో తోలుట (నెలకు 4 రోజులుమాత్రమే)	50/-

బి. ఆదిశేషయ్య
కార్యనిర్వహణాధికారి

రోగులకుకూడా పోలీస్ సేవలు

నిల్పు వుంటారు ఇప్పుడు వున్న దానికి పీడ అదనం. చిరవలింగం టౌనులో రాత్రింబవళ్ళు ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందికొరత అన్నసమస్య ఎదురు కాదు.

బాలాజీనగర్‌కు కొత్తగా మంజూరైన 6 వందల స్టేషన్‌కు కూడా, అసాధారణ రీతిలో సిబ్బందిని కేటాయించారు. ఒక ఇన్స్‌పెక్టర్, ముగ్గురు ఎస్.ఐలు, 15 మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 66 మంది కానిస్టేబుళ్ళు, వనితాపోలీసు, దళాలు కిరిందనుంచి పనిచేస్తున్న వ ౯ టౌ ౯ స్టేషన్‌లో కూడా ఇంత సిబ్బంది లేదు పైపెచ్చు, దీనిపై నెల్లూరులో రాత్రి చర్యల పర్యవేక్షణకు ఇద్దరు ఇన్స్‌పెక్టర్లు వుంటారు. టౌనుకు ఇది అనవసరమని ఏసి నగర్‌లోని మునిసిపల్ సిబ్బంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు

సింహపురి
(4వ పేజీ తరువాయి)

స్థలంలో బాలాజీనగర్ పోలీసు స్టేషన్ భవనం నిర్మిస్తారు

ఈ సెలి స్టేషన్‌కు కూడా ఇద్దరు ఎస్‌ఐలు, ఒక ఎ ఎస్ ఐ, 9 మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 45 గురు కానిస్టేబుళ్ల నియమితులౌతారు

పీడితోపాటు పొదలకూరు, కావాలిలో రెండు కొత్త సర్కిళ్ళు మంజూరైనాయి వాటికి ఇద్దరు ఇన్స్‌పెక్టర్లు వస్తారు జిల్లా పోలీస్ సూపరింటెండెంటు శ్రీ భూపతిబాబు 11 తేది సాయంత్రం ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టి ఈ విషయాలు తెలియజేశారు పోలీసు యంత్రాంగాన్ని ప్రజలకు మరింత చేరువగా తేవడానికి ప్రభుత్వంతోపాటు, తానూ వినూత్నరీతిలో ప్రయత్నించేస్తున్నారు శ్రీ భూపతిబాబు జనార్దనరెడ్డి లాగే భూపతిబాబుకూడా చాలా తక్కువ మాట్లాడుతారు అడిగినదానికి సమాధానం చెప్పడమే గొప్పవిషయం. కాని ఆలోచనలుమాత్రం ఎప్పటికప్పుడు కొత్తపుంతలు తొక్కుతుంటాయి. పోలీసు లంటే లాఠీ, బూటుకాలు అన్న అభిప్రాయం తొలగించి, వారిని ప్రజలకు స్నేహితులుగా మార్చాలన్నది ఆయన ప్రయత్నం అందుకు నాందిగా 'పోలీసు కంట్రోలు రూం'ను ప్రజా సేవా కేంద్రంగా మార్చారు. టౌనులోని ఏ



8 తేది నెల్లూరులో జరిగిన అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంలో ఒక శ్రీ ఉజ్వల్ ప్రసాద్ బహుమతి ఇస్తున్న డి ఆర్. డి. ఎ. ప్రాజెక్టు డైరక్టరు సతీ చంద్ర సతీమణి శ్రీమతి సీమ. వేదికపైన కలెక్టరు రాజు పత్ని శ్రీమతి సుజాతారాజు. స్త్రీ శిశు సంక్షేమ కాకాధికారిణి శ్రీమతి సరస్వతి, ప్రోగ్రాం ఆఫీసరు శ్రీమతి నాగరత్నమ్మ.

మూమూల కేంద్రంలోనైనా ఏ పౌరుడికైనా అనారోగ్యం సంభవించినా, అగ్ని ప్రమాదం జరిగినా, ఇతర ఆపదఏదైనా సంభవించినపుడు వెంటనే టెలిఫోన్ చేసి కంట్రోలు రూమ్‌కు ఫోను చేయమంటున్నారు ఎస్. పి. సమాచారం అందుకున్న తక్షణం టౌనులోని పోలీసు వాహనాలకు కంట్రోలు రూము నుండి మెసేజ్ పంపుతారు. వెంటనే దగ్గరలో వున్న వాహనం ఆ ప్రాంతానికి వెళ్ళి అవసరమైన సహాయమంతా అందజేస్తారు అంబులెన్స్ రావడం ఆలస్యమైతే పోలీసు వ్యానులోనే రోగిని ఆస్పత్రికి తరలిస్తారు

హత్యలు, ప్రమాదాలలో చనిపోయిన వారి శవాలను పోస్ట్‌మార్టంకోసం ఆస్పత్రికి తరలించడంకోసం ఎస్ పి గారు ప్రత్యేక వాహనం తయారుచేయించారు. ట్రెయిలర్ వంటి ఈ వాహనాన్ని జీపుకు తగిలించి నడిపించవచ్చు హత్యలు జరిగినప్పుడు శవాన్ని తరలించడానికి ట్యాక్సీలు వాళ్ళు చాలా ఇబ్బందులు పెడతారు. పేద, మధ్యతరగతివారికి ఒక్కొక్కసారి అది భరించరాని మొత్తమౌతుంది మనిషిచచ్చి ఏడుస్తూనే, ఇంకొక పక్క ట్యాక్సీలవాళ్ళకు డబ్బులు చెల్లించవలసిన విషాదకర స్థితి ఏర్పడుతుంటుంది. ఈ సమస్యను తప్పించడానికి ఎస్ పి గారు చేస్తున్న ప్రయత్నమిది. ఈ పోలీసు వాహనం, శవాన్ని హత్యాప్రదేశం నుంచి ఆస్పత్రికి అక్కడినుంచి సంబంధితుల ఇంటికి ఉచితంగా తరలిస్తుంది.

హైవేలో ప్రమాదాలు, దొంగతనాల నివారణకు ట్రాఫిక్‌కు పెట్రోలింగ్‌ను విస్తృతం చేశారు. గూడూరు, కావలి వైపు రెండు వాహనాలు ఎప్పుడు రాత్రిపూట తిరుగుతున్నాయి. వీరు మధ్యలో దాబాలు ఆపి డ్రైవరు లారీ గ్రాగి వున్నా, క్లీనరు బండి నడుపుతున్నా పట్టుకొని, ఆ రాత్రికి సమీప పోలీసు స్టేషన్లో బండిని నిలిపివుంచుతారు. రాత్రింబవళ్ళు చెక్‌గా కాస్త. ఇతరవాహనాలు ఆపి తనిఖీ చేస్తారు. వైర్‌లెస్ సెట్లు బిగింపజేసి, దగ్గరి స్టేషన్లతో సంబంధాలు పెట్టుకుని ట్రాఫిక్ జామ్ అయినచోటుకు వెళ్తారు ఎక్కడైనా ప్రమాదం జరిగితే ఈ వాహనాలతోనే ఆస్పత్రికి తరలిస్తారు. పరిస్థితులనుకూలిస్తే, ఈ కావలిలమధ్య 4 అంబులెన్స్ వంటి వాహనాలను రాత్రిపూట గస్తీ తిప్పాలనే ఆలోచన వుందని ప్రమాదబాధితులకు సత్వర సహాయం అందజేయడంకోసం ఈ ప్రయత్నం చేస్తున్నామని ఎస్ పి చెప్పారు ఇది అమలు జరిగితే దేశంలోనే ఇటువంటి సౌకర్యం కల్పించిన మొదటి అధికారి ఆయనే అవుతారు

గోల్డ్‌స్పాట్ యూనియన్

గోల్డ్‌స్పాట్ కంపెనీగా పిలువబడే పిరాకీ జెవరేజస్ ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగుల సమాఖ్యకి నూతన కార్యవర్గం ఎంపికైంది. ముఖ్య సలహాదారుడు శ్రీ వైటి నాయుడు. గౌరవాధ్యక్షుడుగా ఎమ్మెల్యే శ్రీ వి. వి. శేషారెడ్డి, అధ్యక్షుడుగా శ్రీ ఎస్. వి సుబ్బారావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె డి ప్రసాద్, శ్రీ పి గోపినాథ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి మాల్యాద్రి, సహాయ కార్యదర్శులుగా శ్రీ పి. ప్రకాష్, శ్రీ ఎస్. సాల్మన్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ కె శ్రీనివాసులు, కోశాధికారిగా శ్రీ ఎస్ సి శేఖర్, నియమితులైనారు ★

సింహపురి (సంబరాలు)

ఉగాది పండుగ

17 తేది ఆదివారం ఉగాదిపండుగ ప్రజోత్పత్తి సంవత్సర ప్రారంభము.

ముహూర్తములు

22 తేది శుక్రవారం ఉదయం 8.20 గంటలకు ఉపనయన, వివాహ, గృహారంభ వ్యాపారారంభములకు మేషలగ్నము

మార్చి తిథులు

16 శని అమావాస్య ప 1.10 గం. ప. చైత్ర బహుళ
17 ఆది పాడ్యమి ప. 12.45 ,,
18 సోమ విదియ ప 11.45 ,,
19 మంగళ తదియ ప. 10.20 ,,
20 బుధ చతుర్థి ప. 8.30 ,,
21 గురు పంచమి ప 6.30 ,,
షష్ఠి తదుపరి రాత్రి 5.00 ,,
22 శుక్ర సప్తమి రా. 2.00 ,,

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ



'కర్తవ్యం'లో రాధ

ఒకేరోజు 8 హిందీ పాటలు- బొంబాయిలో బాలు రికార్డు

ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం ఇటీవల బొంబాయిలో ఆనంద్-మిలింద్ సంగీత దర్శకత్వంలో ఒకేరోజు ఎనిమిది హిందీ పాటలు పాడి, బొంబాయిలోని చిత్ర ప్రముఖుల చకితులయ్యేలా చేశారు. ఇది బాలు నెలకొల్పిన సరికొత్త రికార్డు. త్వరలోనే ఈ రికార్డునుకూడా అతిగమిస్తాడేమో.

'కళాసాగర్' 17 వ క్రిటిక్ అవార్డులు (1990)

ఉత్తమ చిత్రం: సీతారామయ్యగారి మనుమరాలు, నిర్మాత: తెలుగుతల్లి కామేశ్వరరావు (అక్కినేని, మనుమరాలు). ఉత్తమ దర్శకుడు: క్రాంతికుమార్ (సీతారామయ్యగారి మనుమరాలు). ప్రత్యేక ప్రశంస: మోహన్‌గాంధి (కర్తవ్యం). నటుడు: ఎ. నాగేశ్వరరావు (సీతారామయ్యగారి మనుమరాలు). నటి: విజయశాంతి (కర్తవ్యం). ప్రత్యేక ప్రశంస: మీనా (సీతారామయ్యగారి మనుమరాలు) కేరక్టర్ ఆర్టిస్ట్: ఎ. పుండరీకాక్షయ్య (కర్తవ్యం) కేరక్టర్ ఆర్టిస్టు: వాణిశ్రీ (బొబ్బిలిరాజా) హాస్యనటుడు: సుధాకర్ (ముద్దులమేనల్లుడు). హాస్యనటి: శ్రీలక్ష్మి (చెవిలోపువ్వు). కథ, కర్తవ్యం. సంభాషణలు: పరుచూరి సోదరులు (కర్తవ్యం). ప్రత్యేక ప్రశంస: గణేష్‌పాత్రో. (సీతారామయ్యగారి మనుమరాలు). గీతం: సీతారామశాస్త్రి. ('బుల్లోడు గారు'తో ముద్దులంతి నవ్వులో) గాయకుడు: ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం (జగదేకవీరుడు - అతిలోకసుందరి). గాయని: చిత్ర (జగదేకవీరుడు-అతిలోక సుందరి). సంగీత దర్శకుడు: ఇళయరాజా. ఛాయాగ్రాహకుడు: సరోజ్‌పాడి (కోకిల). సంకలనకర్త: గౌతంరాజు (కర్తవ్యం). జ్యూరీ అవార్డు: విద్యాసాగర్ (ఉదయం).

న్యాయనిర్ణేతలుగా ఆంధ్ర ప్రదేశ్ ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెమాల సుందరరామిరెడ్డి, సవేరా హోటల్ మేనేజింగ్ డైరెక్టర్- చిత్రనిర్మాత ఎ వి కె రెడ్డి చిత్రనిర్మాత నవతా కృష్ణంరాజు వ్యవహరించారు.

మలయాళీ దర్శకులపై మోజు

మలయాళ చిత్రాలు అనువాద చాలా బాగా ఆడాయి. వాటితో కొన్ని డి తెలుగు రూపాంతరాలు కూడా బాగా డబ్బు చేసుకున్నాయి. దాంతో మలయాళీ దర్శకులలో ఏదో విశిష్టత ఉందని కొందరు తెలుగు నిర్మాతలు ప్రియదర్శన్, ఫాజిల్ లాంటి డైరెక్టర్లను ఎక్కువ మొత్తమిచ్చి బుక్ చేశారు. ప్రియదర్శన్ దర్శకత్వం వహించిన 'నిర్ణయం' టుపమని ఎగిరిపోవ

గంతో నిర్మాతలు కనుగుడ్లు తేలేశారు. అసలీ దర్శకులను పెట్టుకోవడం సూ...

—కొరవ 11 పేజీలో

ఎస్. గోపాలరెడ్డి తొలి నవ్వుల చిత్రం రెడీ!

"మా భార్గవ్ ఆర్ట్స్‌లో ఇది తొలి సంపూర్ణ వినోదాత్మక చిత్రం. విశాఖపట్నంలో కేవలం 24 రోజుల్లో షూటింగ్ ముగించాం. ఏప్రెల్ మొదటి వారంలో ఫస్ట్‌కాపీ వస్తుంది. నాయకులుగా నటించిన నలుగురు యువకులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుంది. నాయిక నిరోషా ఎంతగానో సహకరించింది. విశాఖవాసి ఆర్. వి. ప్రసాద్ విలన్‌గా బాగా చేశాడు," అన్నారు ఎస్. గోపాలరెడ్డి. చక్కని కథవస్తువున్న ఎన్నుకుని, ప్లాన్‌గా చిత్రనిర్మాణాన్ని కొనసాగిస్తారు గనుకనే ఎస్ గోపాలరెడ్డి చిత్రాంపట్ల అందరూ ఎంతో ఆసక్తి కనబరుస్తారు. ఈయన కోడి రామకృష్ణ దర్శకత్వంలో నిర్మించిన "మధురా నగరి"లో నిరోషా, శ్రీకాంత్, రవికుమార్, రియాజ్, ఆర్. వి. ప్రసాద్, వై. విజయ, హరి, సుధారాణి, అనిత, బాబూమోహన్ నటించారు. మాటలు: గణేష్ పాత్రో. పాటలు: వెన్నెలకంటి సంగీతం: బాలకృష్ణ. ఛాయ: రమణరాజు

★

ఆదర్శచిత్రం నిర్మించినందుకు అప్పులతో నిర్మాత ఆత్మాహుతి!

గురజాడ జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను, ఆదర్శాలను 'గురజాడ' పేరుతో తెరకెక్కించిన కామిరెడ్డి భుజంగరావు ఎందరో ప్రశంసలందుకొని, రాష్ట్రప్రభుత్వ 'నంది అవార్డు'నుకూడా పుచ్చుకున్నారు. అయితే ఏం - ఆ డాక్యుమెంటరీని రాష్ట్ర చలనచిత్ర పరిశ్రమాభివృద్ధిసంస్థగాని, మరెవరుగాని కొనుగోలు చేయలేదు దాంతో ఉన్నవ్యాపారాన్నికోల్పోయి, అప్పులపాలైన భుజంగరావు పెక్కు ఆర్థిక ఇబ్బందులకు లోనయ్యారు అవమానాన్నిభరించలేక ఆయన భార్య నిరదు డిసెంబర్ 14న శరీరంపై కిరోసిన్ పోసుకొని ఆత్మాహుతి చేసుకుంది. ఆమెను రక్షించబోయిన భుజంగరావు కూడా అగ్నికి బలయ్యై, గుంటూరు సెయింట్ జోసఫ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మార్చి 8న కనుమూరలిందారు. 'స్వంతలాభం కొంత మానుకో' అని ప్రబోధించిన గురజాడ చిత్రాన్ని రూపొందించిన ఆదర్శ నిర్మాత ఈ విధంగా ఆహుతి కావడం శోచనీయం.

నరసరాజు చిత్రానికి సత్యారెడ్డి దర్శకత్వం

ప్రముఖ రచయిత డి. వి. నరసరాజు అయనకుమార్తె కవితకోసం ఒకచిత్రాన్ని రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో సుమన్ హీరో. నెల్లూరీయుడు సత్యారెడ్డి దర్శకుడు.

> **మద్రాసు సినిమావార్తలు**

వినోదపుపన్నుల తికమకలు

తెలుగు సినిమారంగంలోనివారి కోర్కెలపై ముఖ్యమంత్రులు వరాలజల్లు కురిపించడం సహజం. స్వరాష్ట్రంలో తయారయ్యే చిత్రానికి ఒకపన్ను. వీటిలో బాలచిత్రాలకు 18 శాతం, 24 ప్రింట్ల చిన్నచిత్రాలకు 9 శాతం. ఐదు సంవత్సరాల పైబడిన చిత్రాలకు 80 శాతం. పది సంవత్సరాల పైబడినచిత్రాలకు 60శాతం చొప్పున వినోదపుపన్నులో మినహాయింపు ఇవ్వడం జరిగింది. ఆంగ్లచిత్రాలకు షోటాక్స్! వీటిని థియేటర్లవారు ఎంత వరకు నిర్దుష్టంగా ఆచరణలో పెడుతున్నారు? ఒక ఎగ్జిబిటర్‌ను ఈ విషయం గురించి అడిగితే, "నిజమే. ఈ లెక్కలతో కసరత్తు పట్టేవారెవరు? టాక్స్ అఫీసర్లకు కూడా ఈ కన్ఫ్యూజన్ తలనొప్పే. ఏదో ఒక విధంగా సర్దుకుపోయి ఎంతో కొంత టాక్స్ చెల్లించడమే గాని పన్నుల విధానాన్ని తుచ తప్పకుండా అమలుచేయడం కష్టసాధ్యమే," అన్నారు; ఆ మాటల్లో అసహజమేమీలేదు పన్నుల విధానాలను ఎప్పటికప్పుడు విడుదలయ్యే చిత్రాలను బట్టి అనుకూలంగా జరిగేలా చూడడం ప్రభుత్వాధికారులకు కూడా సాధ్యంకాదు లోటుపాట్లు ఏరంగంలోనైనా వుండనేవుంటాయి.

సినిమా పేరుమీద తర్జనభర్జనలు

మార్చి చివరివారంలో విడుదలయ్యే మోహన్‌బాబు సొంత చిత్రం "అసెంబ్లీ

—కొరవ 11 పేజీలో

రామరెడ్డి

(2 వ పేజీ కొరవ)

క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో ఒక సంవత్సరం కఠిన కారాగార వాసశిక్ష పొందారు! ఆయన నెల్లూరు జైలులో శిక్ష అనుభవించారు. జైలు నిబంధనలకు భిన్నంగా ఎవరో ఒకరికి బ్రాహ్మణునన్న కారణంగా రామరెడ్డి గారు రెండుమాసాలు ఏకాంత నిర్బంధము శైతము అనుభవించవలసి వచ్చినది. 1934 లో హరిజనోద్ధరణ ఉద్యమంలో గాంధీజీ నెల్లూరు జిల్లా పర్యటనలో రామిరెడ్డి పాల్గొన్నారు నెల్లూరు జిల్లా హరిజనోద్ధరణ సంఘమునకు అధ్యక్షులై హరిజనుల ఉన్నతికి శ్రమించారు. ఆ రోజులలోనే ఒక హరిజనుణ్ణి తనయింటిలో వంటమనిషిగా నియమించుకొన్నారంటే ఆయన విశాల దృక్పధమునకిది తార్కాణము. నెల్లూరులో తనతల్లి మీనమ్మగారి పేర హరిజన బాలికల వసతి గృహాన్ని కూడ స్థాపించారు.

కొంతకాలము రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులుగా వ్యవహరించారు. 1936 నుండి 1980 వరకు నెల్లూరు పురపాలకసంఘాధ్యక్షులుగా నుండిరి సుదీర్ఘమైన రాజకీయ జీవితంలో ఆయన అధిష్టించిన ఏకైక పదవి అది.

రామరెడ్డిగారి కుటుంబము స్వాతంత్ర్య యోధుల కుటుంబమనిన అది అతిశయోక్తి కాదు. వారి సతీమణి సుదర్శనమ్మ స్వాతంత్ర్య పోరాటములో పాల్గొన్నది. రామరెడ్డిగారు జైలుశిక్ష అనుభవించుకాలములో ఆమె స్వర్గీయ పొణకా కనకమ్మ గారితో కలసి గూడూరులో ఖద్దరుగుడ్డలు పైనవేసుకొని ఇంటింటా ఖద్దరు వస్త్రధారణను ప్రబోధించినది రామరెడ్డిగారి కుమార్తెలు లక్ష్మీకాంతమ్మ, అనసూయమ్మ, కమలమ్మగారలు స్వాతంత్ర్యోద్యమంలో జైలుశిక్షలనుభవించారు. వారి అల్లుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి విషయము లోకవిదితమే.

రామిరెడ్డిగారు వితరణశీలి. ఆయన అనేక భూరివిరాళాలు ఇచ్చిన వదాన్యులు. నెల్లూరుక్షయాసుపత్రికి లక్షపైవేల రూపాయలు, కావలి కళాశాలకు లక్షా ఇరవై అయిదువేల రూపాయలు, కందుకూరు కళాశాలకు రెండులక్షలా నలభైవేల రూపాయలు, నెల్లూరులోని కుష్ఠురోగుల వైద్యాలయానికి లక్షా ఇరవై అయిదువేలు, కస్తూరిదేవి బాలికల ఉన్నతపాఠశాలకు యాభైవేల రూపాయలు, ఆంధ్ర విశ్వవిద్యాలయములోని సెనేట్ భవనమునకు ఇరవై అయిదువేల రూపాయలు వారొసగిన విరాళాలలో కొన్నిమాత్రమే. ఇవికాక వారు అనేక సంస్థలకు, అనేక దేశభక్తి ప్రపూరితములైన ఉద్యమాలకు ఉదారంగా ఆర్థిక సహాయము కావించియున్నారు ఎన్నో గుప్తదానాలు చేసియున్నారు ఈ విషయములో వారిలోని ఒక ప్రత్యేకత గమనార్హము. తాను చేసిన దానముల విషయము ఇతరులకు తెలియనవలెననికాని, ఇతరులు తనను ప్రస్తుతించాలనికాని ఎన్నడూ కాంక్షించేవారుకాదు. 1960 లో నిడుద్రోలు పాములపాటి బుచ్చినాయుడు కళాశాల పాలకవర్గము రామిరెడ్డిగారిని 'దానకళాప్రపూర్ణ' బిరుదముతో ఘనముగా సత్కరించినది.

సాహిత్యసేవలో రామరెడ్డిగారికి రామరెడ్డిగారే సాటి. వారి సేవ మన రాష్ట్రములో అనన్యము, అసమానము ఈ విషయములో ఆయన ఉభయభాషాకోవిదులు, కవిపండితులు, కవిపండిత పోషకులు అయిన కొండపిటి రాజాలను గుర్తుకుతెచ్చే వారు. ఆయన "కవిజన చకోరచంద్ర" బిరుదాంకితులు. ఎందరో కవులను పండితులను పోషించారు. వారి గ్రంథాలను ముద్రింపజేశారు. ఇతరవిధాల చేయూత నిచ్చారు కొందరు ప్రముఖ రచయితలు తమ గ్రంథాలను వారికి అంకితమిచ్చారు.

అనేకదశాబ్దాలుగా సాహిత్య సాంస్కృతిక రంగాలలో అవిరామముగా సేవచేయు చున్న నెల్లూరు వర్ధమాన సమాజానికి రామరెడ్డిగారి సాహిత్యసేవలో ప్రత్యేకమైన స్థానమున్నది. 1936 లో వర్ధమాన సమాజ యాజమాన్యమున కవిబ్రహ్మ తిక్కన జయంతి నిర్వహణ బాధ్యతను తాను చేబూని 1967 వరకు నిరాఘాటంగా నిర్వహించారు. ఆ సందర్భముగా ప్రతి వత్సరము ఒక సాహితీవేత్తను సన్మానించారు 1958 లో తిక్కన జయంతిని కవిత్రయ జయంతులుగా విస్తృతపరచి ఏడేటా ముగ్గురు కవిపండితులను సన్మానిస్తూ వచ్చారు. కవిత్రయ జయంతులు శాశ్వతముగా జరుగుటకు తన మరణ శాసనము ద్వారా కవిత్రయ జయంతి శాశ్వతనిధిని ఏర్పరచినారు. కవిత్రయ జయంతులు కవిత్రయజయంతి సంఘము-వర్ధమాన సమాజము సమష్టి యాజమాన్యమున జరుగవలెనని నిర్దేశించినారు. జయంతి సంఘమునకు కొందరిని ట్రస్టీలుగా నియమించారు. మొదట ఆయన ఏర్పరచిన నిధి పదహారువేల రూపాయలు. ఆ నిధి క్రమేణ వృద్ధిచెందుతూ వచ్చినది. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు 1989 లో కేంద్ర సాహిత్య అకాడమీ వారు తనకు ఇచ్చిన అనువాద బహుమాన ధనము పదివేల రూపాయలు కవిత్రయ జయంతి నిధికి బహూకరించారు. ఇప్పుడు జయంతి నిధికి వున్న ధనము ముప్పైరెండువేల రూపాయలు.

రామరెడ్డిగారు వర్ధమాన సమాజాభివృద్ధికిగాను పదివేలరూపాయల విరాళములను సేకరించి ఇచ్చినారు. వర్ధమాన సమాజము రామరెడ్డి గారికి శాశ్వతముగా ఋణపడి వున్నది.

ఈ విధముగా రామరెడ్డిగారు తన జీవితమును సార్థకమొనర్చుకొన్న త్యాగశీలి. ఆయన ధన్యజీవి. చిరస్మరణీయుడు. ప్రముఖంగా సాహితీరంగంలో ఆయన చేసిన అసమాన సేవ ఎన్నటికీమరువరానిది. ఆ రంగములో ఆయనే మార్గదర్శకుడు. ప్రస్తుతము సాహితీరంగంలో ఆయన స్థానమును పూరింపగల వ్యక్తిలేదుఅన్నచో అది సత్యదూరముకాదు. విక్రమసింహపురి గర్వించదగినవ్యక్తి స్వర్గీయ రామరెడ్డిగారు. ★

యుద్ధం

(1 వ పేజీకొరవ)

కువైట్లోను, దక్షిణఇరాక్లోను అమెరికా సేనలు తిష్టవేసివున్నాయి. ఆయిల్ బావులుండేది ఈ ప్రాంతంలోనే. అరేబియాలు ఇప్పుడు అమెరికాచెప్పినరేట్లకు, అమెరికా చెప్పిన దేశాలకు ఆయిల్ అమ్మకోవాలి. దీనివల్ల అమెరికా, తనదేశంలోని ఆయిల్ నిల్వలు తరిగిపోకుండా సంరక్షించుకో వచ్చు. ప్రపంచమంతా ఆయిల్ తీసుకొని పోయే పరిస్థితి వచ్చేవరకు అరబ్ రాజ్యాలను పిండి, ఆ తర్వాతనే బావుల్లోనుంచి పెట్రోలు తోడుకోవాలనే దుష్టబుద్ధి ప్రదర్శిస్తున్నది అమెరికా.

ఈ యుద్ధంవల్ల కువైట్, ఇరాక్లు నాశనమైపోతే, అమెరికామాత్రం అన్నిరకాల లాభపడింది. ఈ యుద్ధానికి 45 బిలియన్ డాలర్ల ఖర్చు అయిందని అంచనా. కాని కువైట్, సౌదీ అరేబియా, ఎమిరేట్స్ జపాన్లు 60 బిలియన్ డాలర్లు ఇచ్చాయి. అంటే 5 బిలియన్ డాలర్లు (95 వేల కోట్లరూపాయలు) అమెరికాకు ఉపరిపోయి ఉద్బవడియంగా లభించాయి

ఈ కారణాలవల్లనే అమెరికా కువైట్ పట్ల ఎక్కడలేని ప్రేమను వలకించింది. ఒక స్వతంత్ర రాజ్యం స్వయం ప్రతిపత్తికి భంగం వాటిల్లిందనే సాకుతో ఇరాక్పై యుద్ధం ప్రకటించారు చిన్న రాజ్యాలపట్ల అమెరికాకు ఇంతటి ప్రేమ ఎక్కడినుంచి వచ్చిందో మనకర్థంకాదు. గ్రెనెడా, పనామాలపై దండెత్తినప్పుడు ఆ ప్రేమ ఏమైందో తెలియదు. చిన్న రాజ్యాల స్వయం ప్రతిపత్తిని కాపాడే పక్షంలో, ఐక్యరాజ్య సమితి ఆశయాల సాధనకు కృషిచేసేపక్షంలో అమెరికా ఏనాడో దక్షిణాఫ్రికాపై దండెత్తివుండాలి రొడీషియాను శిక్షించివుండాలి. పాలస్తీనా ప్రజల పక్షంగా పోరాడివుండాలి దక్షిణాఫ్రికాపై ఇరాక్కంటే తీవ్రమైన ఆర్థిక ఆంక్షలు విధించింది ఐక్యరాజ్యసమితి. కాని ఏనాడూ అమెరికా నాయకులు దక్షిణాఫ్రికా నాయకులపై వత్తిడిచేయలేదు. కారణం, ఆ కృష్ణ నేరలు తెల్లవారలు కావడమే.

అమెరికా దృష్టిలో తెల్లవారలు చేసే తప్పుకానిది, నల్లజాతీయులుచేస్తే దండార్హమైన తప్పిదమౌతున్నది వలసపాలన రోజులనాటి వివక్షను ఈనాడూ పాటిస్తున్నది ఇరాక్పై యుద్ధంవల్ల ప్రపంచ దేశాలలో ఒకవిధమైన అభద్రతాభావం ప్రబలుతున్నది. ఐక్యరాజ్య సమితిపట్ల విశ్వాసం సన్నగిల్లుతూ ఇది వర్ధమాన దేశాలకు ఏమాత్రం క్షేమదాయకం కాదు. ఇండియా వంటి దేశాలు ఈ అపదను గుర్తించి, అమెరికా ఆయుధ అహంకారాన్ని తగ్గించడానికి కృషి ప్రారంభించకుండే, రానున్నరోజులలో బడుగుదేశాల ఆత్మగౌరవం నిల్వడం కష్టం ★



నెల్లూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారుల సమావేశంలో, బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ ఎ. ఎం. మజుందార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ దేవి విశ్వనాధన్ రీజనల్ మేనేజర్ ఆర్ వైద్యనాథన్, బ్రాంచి మేనేజర్ చిన్నాజీ.



కావలిలో జరిగిన జాతీయ వెటరన్ క్రీడా పోటీలలో తను స్వయంగా రెండు బంగారు పతకాలు సాధించడంతోపాటు, అంబాసిడర్‌గా, శాస్త్రీ అట్టుక ఛాంపియన్‌షిప్ సాధించిన నెల్లూరు డాక్టరు, ఎం. శ్రీధరరావు; పతక విజేతలు. అనసూయమ్మాయ్ జ్ఞానశేఖర్.

ముష్టియుద్ధాలు, ముదనష్టపు బ్రేక్‌ల నుంచి మంచి రిలీఫ్ ఇచ్చిన చిత్రం

ఓ పాపాలాలి!

అరుపులు, ఆర్భాటాల అవసర హంగులతో, ముష్టియుద్ధాలు, ముదనష్టపు బ్రేక్‌ల హంగామాలతో తెలుగు సినిమా వాతావరణ కాలుష్యంతోపాటు ప్రశాంతత కోల్పోయిన తరుణంలో తొలకరిచినుకులా వచ్చి, మధురానుభూతి కలిగించి, చక్కని రసావిష్కారం చేసిన చిత్రం "ఓ పాపాలాలి". ఇది తమిళంలో విజయదుందుభి మ్రోగించిన 'కేడీ కణ్మణి'కి తెలుగు సేత. బాలచందర్ శిష్యుడైన ఈ చిత్ర దర్శకుడు వసంత్ చక్కని నైపుణ్యాన్ని ప్రదర్శించడంలో కృతకృత్యుడయ్యాడు. పరాయి భాషా చిత్రమైనా మనల్ని పరవశింప జేస్తుంది!

> **చిత్రసమీక్ష**
> సి. నారాయణరావు

భార్య మరణించిన రంగరాజు, ఏకైక గారాలకూతురి అనుమతి పొందలేక మళ్ళీ పెళ్ళి చేసుకోలేక పోతాడు. ఆమె పెరిగి పెద్దదై ప్రేమ ఔన్నత్యాన్ని తెలుసుకుని తన తండ్రికి పెళ్ళిచేసిన ఉదాత్తతే ఈ చిత్ర కథాంశం.

కళాశాల విద్యార్థుల విహారయాత్రతో ప్రారంభమవుతుంది చిత్రం. అక్కడి అల్లరిపనుల్లోని వాస్తవికత, మనల్ని మరోసారి కళాశాల కాలానికి తీసుకెళుతుంది. శశి, అనుల ప్రేమను చక్కని అంకురార్పణ చేశాడు వసంత్. హాస్యం అంతర్లీనంగా ఏర్పరచిన ప్రేమసన్నివేశాలు చక్కని ఆసక్తిని కల్గించగల్గాయి.

దర్శకుడికి 'సిక్త్స్ సెన్స్' పై నమ్మకమున్నట్లుంది. అనూరాధ తనకేదో జరగబోతుందన్న కీడు నిజం అయిపోయి ప్రాణాంతకమైనజబ్బుగా పరిణమించడం, అదే ఆఖరిసన్నివేశంలో తనకు మరణం జరుగబోతున్నదని చెప్పడం చక్కని వైవిధ్యం. దీన్ని సూచించడానికి దర్శకుడు ఎన్నుకొన్న సంకేతంకూడా అర్థవంతంగా వుంది.

రావుకు దగ్గరైన యువతి అనసూయ పట్ల తాను చేసినతప్పును సరిదిద్దుగానే ఆక్రోశంతో, కారణంతో కలవాలని పడే తపన అరాటం మనకు హృదయభారం కల్గిస్తుంది. చిన్నతనంలో తండ్రి ప్రేమాన్ని ఆక్రమించడానికి వచ్చిన కారణంతో తండ్రిపైకూడా ద్వేషం పెన్చుకున్నా సహజమానసిక పక్షపాతం! అనూరాధ ఆవేదనను అర్థం కల్గించులో దేవే పరాకాష్ఠను ప్రదర్శించడంలో తల్లిదండ్రుల రెండో వివాహాలకు చిన్నపిల్లల వియుక్తతను సూటిగా చెప్పగల్గాడు దర్శకుడు.

జరుగబోయేది ముందుగా కలలో కన్పిస్తే జాగ్రత్త పడబోయి మరింత తిప్పలుబడ్డ హాస్యరసపోషణ కాస్తంత మోతాదు ఎక్కువైనా ఆనందం కల్గిస్తుంది. అవతసలో, కాకతను పెళ్ళిచేసుకున్నట్లు కలగనాలనే ఆశ పెరగడం మానవ మనస్తత్వానికి చక్కని ప్రతీక.

సినిమాకో కాస్తంత శృంగారంపాలు ఎక్కువన్పిస్తుంది. లోకల్, ఫారిన్ అంటూ ముద్దుల్ని బహిరంగపరచడం యువతరాన్ని తప్పుదోవ పట్టించడం కాదా? ఇలాంటివి మితిమీరకుండా జాగ్రత్త వహించివుంటే బాగుండేది!

కన్నకూతురు ఇష్టపడడంలేదని తెల్సిన రెండోపెళ్ళిని అడుకున్న ఓ గొప్ప తండ్రి పాత్రను ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం చక్కగా అభినయించారు. పాత్రమాత్రమే కన్పించేటట్లు చక్కని అభినయాన్ని ప్రదర్శించిన 'బాలా' అభినందనీయులు. ఆయన శారీరకాన్ని సైతం పాత్రపోషణకు అవసరమన్న విధంగా మలచడంలో దర్శకుని ప్రతిభ మరోసారి కన్పిస్తుంది.

విధివశులైన తల్లిదండ్రులకోసం పెళ్ళి మానుకున్న శారద, రంగరాజు వ్యక్తిత్వానికి, హృదయవిశాలతకు లొంగి వివాహానికి సిద్ధంకావడం, అనూరాధకు ఇష్టంలేదని తెల్సి ఎడంకావడం వంటి మహోన్నత వ్యక్తిత్వాన్ని ఆవిష్కరింపజేసిన పాత్రకు రాధిక నూటికి నూరుపాళ్ళు న్యాయం చేసింది. యువజంటగా అనూరాధా, శశిలు చక్కని అభినయాన్ని ప్రదర్శించారు.

రాజశ్రీ రచించిన పాటలు విశేషంగా ఆకట్టుకోగల్గితే ఈ సినిమాలో మాటలు సహజరీతిలో వుండి, అసలు 'మాటలున్నాయా' అన్పించేంత అద్భుతంగా రూపొందించినమనల, రాజశ్రీ వసంతంది. రెండాకులాంటి అనవసరమైన సంభాషణల నుంచి మనకు మంచి 'రిలీఫ్'!

ఇది మనసుతో చూడవలసిన మనోజ్ఞ చిత్రంగా చెప్పడం అతిశయోక్తి కాదు.

పంచాంగం

(4వ పేజీ తరువాయి)

మూగాజీ మెట్టపంటలు దిగుబడి తగ్గును ముఖ్యముగా గోధుమధాన్యముగా పండును. ధాన్యము ధరలందు మార్పు, గతసంవత్సరముకంటే స్వల్పముగ అధికము.

మకరసంక్రాంతి

14-1-91 తేదీ మంగళవారం రాత్రి 1-45 గంటలకు మకర సంక్రమణము జరుగును. కావున 15 తేదీ సంక్రాంతి అగును. ఈ సంవత్సరం సంక్రాంతి పురుషుని వ్యవహారం చెడదు. సంక్రమణ ఫలితములవల్ల లోహముల ధరలు పెరుగుటవి, వర్తకులు అధికరాబడి పొందుదురు. జనన శక్తి పెరుగుటవి, వాహనప్రమాదములు, రోగబాధలు దేశమున ఎక్కువగనుండునని చెప్పదగును. నూతనవ్యక్తులకు క్రొత్తగా అధికారము లభించవచ్చును.

గోదావరి పుష్కరములు

14-8-91 తేది నుండి గోదావరి పుష్కరములు ప్రారంభమగును. "ధర్మసింధువు", "నిర్ణయ సింధువు" గ్రంథముల ప్రమాణముగ గంగ గోదావరి మధ్యదేశీయులకు శుభకార్యములు నిషేధింపబడినవి. గోదావరి దక్షిణప్రాంతము వారికి మూడు నెలల వరకు సుముహూర్తములు నిశ్చయము చేయరాదు. గురువు సింహారాశియందుండుటచేత సత్కార్యములకు ప్రజలు విముఖులగుదురు. పరిపాలకులు పరస్పరవిరోధమును కల్గియుందురు.

మౌఢ్యమి

7-8-91 తేది మొదలు 30-8-91 తేది వరకు గురుమౌఢ్యమి. 8-8-91 తేది నుండి 9-9-91 వరకు శుక్రమౌఢ్యమి. ఈ సమయమున వివాహాది శుభకార్యములు చేయరాదు.

గ్రహణములు

ఈ సంవత్సరమున మన దేశమున గ్రహణములు కనుపించవు.

దోషాలిష్ట గ్రహయోగములు

మేనెం 17 నుండి ఆగస్టు 14 వరకు గురు శుక్రులు కర్కాటక రాశియందుండి శనిచే చూడబడుట దోషము. దీనివల్ల దేశమునందు, జరుగుపొరుగు దేశములందు ప్రజానష్టము, అధికారం పతనము సైనిక తిరుగుబాటులు జరుగగలవు. బుధ, గురు, శుక్ర, కుజులు కలయికవలన ధరల పెరుగుదల, ఉత్తర ప్రాంత దేశమున మంచి వర్షములు కలుగును. ఈ ఫలితము జూలై ఆగస్టులలో వుండును.

గోచార ఫలితములు

మిధున కుంభ రాశులవారికి ద్వాదశ, అష్టమ శని గోచార దోషముల కారణముగ అనుకొనని ఆరోగ్యములు ఏర్పడును. ధననష్టము, కుటుంబ సమస్యలు. ఉద్యోగ వ్యాపారములందు చిక్కులేర్పడి బాధపడుదురు. సింహ మకర కన్యా రాశులవారికి గురుబలములేదు ప్రతిపనియందు ఆలస్యము, ధన వ్యయము, అవమానము, బంధు ముఖ్యుల వియోగము కలుగును. ★

సినిమా

(9వ పేజీ తరువాయి)

రాణి' టైటిల్‌ను దక్షిణభారత చలనచిత్ర వాణిజ్యమండలి ఆమోదించకుండా పక్షపాత వైఖరిని అవలంబిస్తోందని మోహన్‌బాబు ఆరోపణ. "అసలిది అసెంబ్లీకి సంబంధించిన ఇతివృత్తంకాదు. సమావేశమవడాన్ని 'అసెంబుల్' అంటాం. ఆ అర్థంతోనే అలా టైటిల్ నిర్ణయించాను. తమిళంలో ఎంతో భండాలమైన టైటిల్స్ వచ్చినా అభ్యంతరం చెప్పని వాణిజ్యమండలి వారు ఈ చిత్రం విషయంలో ఎందుకిలా వ్యవహరిస్తున్నారో బోధపడకుండా వుంది పైగా ఆ టైటిల్‌ను ఆమోదించవద్దని సెన్సార్ వారికి వాణిజ్యమండలివారు సూచించారటకూడా. మోహన్‌బాబు మరో విషయంకూడా చెప్పారు. అసలు మొదట ఈ చిత్రంలో నాయికగా నటించడానికి సితార అగ్రిమెంట్‌లో సంతకం చేసింది. కొన్నిరోజుల తర్వాత కథ నచ్చలేదు గనుక తాను నటించలేనంటూ మోహన్‌బాబుకు లాయర్ నోటీస్ పంపించిందట. ఈ విషయాన్ని వాణిజ్యమండలి దృష్టికి తెస్తే, "మేమేంచేయలేము మీరుకూడా లీగల్‌గానే ప్రొసీడ్ అవండి" అన్నారట. అంతకుముందొకసారి మోహన్‌బాబు విషయంలో ఇలాగేజరిగితే, వాణిజ్యమండలివారు జోక్యంచేసుకుని సామరస్యంగా పరిష్కరించారట. "ఐతే, సితార విషయంలో ఇప్పుడు ఎందుకు నిర్లక్ష్యం వహించారు? వాణిజ్యమండలి నిర్మాతల మంచిచెడ్డలు పరిశీలించాలేగాని తమ ఇష్టంవచ్చిన రీతిన నిర్ణయాలు తీసుకోవడం ఏం న్యాయం?" అని మోహన్‌బాబు ప్రశ్న. ఇటువంటి అవకతవకలు సినిమా రంగంలో సర్వసామాన్యం.

నంది అవార్డులు లేని ఉగాది

ఎప్పుడూ ఉగాదికి చలనచిత్రాలలో అత్యుత్తమమైనవాటికి ఇచ్చే 'నంది అవార్డుల' ప్రదానోత్సవం ఈ మారు లేకపోవడం చాలామందికి నిరాశ కల్గించి వుండొచ్చు. అవార్డులకోసం 60 చిత్రాల వరకు వచ్చాయి. నంది అవార్డుల ప్రవేశపెట్టినప్పట్నుంచి ఇంతవరకు ఇంత పెద్ద సంఖ్యలో చిత్రాలు రాలేదు. విటన్నిటినీ జస్టిస్ చెన్నకేశవరెడ్డి అధ్యక్షతన ఏర్పడిన కమిటీ ఫిబ్రవరి 24 నుంచి కనీసం 25 రోజులంపాటైనా చూడవలసివుంటుంది. అందుకే ఈ అవార్డుల ప్రదానోత్సవం మార్చి చివరి వారంలోగాని, ఏప్రిల్ మొదటివారంలోగాని జరగవచ్చు.

సినిమాలకు ఇచ్చే అవార్డులలాగానే ఈ ఏడు టెలివిజన్ అవార్డులను ఇవ్వడానికి కూడా రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది. ఉత్తమ నిర్మాత; ఉత్తమ సీరియల్; బాలల - విద్యాపరమైన డాకుమెంటరీలు, డైరెక్టర్, నటీనటులు, సహాయ నటులు, ఛాయాగ్రాహకులలో ఉత్తములైనవారికి కూడా బహుమతులు ఇస్తారట.

ఉత్తమ చలనచిత్ర నటీనటులను ఎంపికజేసే విధానం లోపభూయిష్ఠంగా వుందని కొందరు తారలు ఇటీవల వ్యక్తపరచిన అభిప్రాయాలు ఆలోచించదగ్గవి. ఆంగికం, వాచకం, అభినయం సమపాళ్ళలో వుండడమే ఉత్తమ కళాకారుల లక్షణం. అదే పరిపూర్ణమైన నటనకు గీటురాయి అలాకాక సొంతకంఠంతో సంభాషణలు చెప్పలేక ఎరువు గొంతుపై ఆధారపడే సుమన్, వినోద్‌కుమార్, డాక్టర్ రాజశేఖర్, రాధ, శోభవంటి నటులను ఎంపికచేయడం ఎంతవరకు సబబు? సెలెక్షన్ కమిటీవారు ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకోవాలి. ★

బాలు

(9వ పేజీ తరువాయి)

చేద్దిమన హీరోలే ఈ దర్శకులకు తెలుగు మార్కెట్ గురించి, తెలుగు నిర్మాతల సాధకబాధకాల గురించి అవగాహన లేకుండా క్వాలిటీపేరుతో ఎంతోడబ్బు ఖర్చు పెట్టించడం ఓ నేరం. 'మైనర్ రాజా' చిత్రానికి మొదట బి. వి. [illegible] దర్శకుడు. షూటింగ్ ప్రారంభోత్సవనాడు మూడు కెమెరాలు కావాలన్నాడట దాంతో నిర్మాతలు భయపడిపోయి అతన్ని తీసేశారు. మొత్తంమీద పెంయాళీ దర్శకులపై మన నిర్మాతలకు మోజు అంతకంతకు తరిగిపోతోంది. ★

నోటీసు

నెల్లూరుజిల్లా కోట తాలూకా సూళూరు మండలం, పేరూరు గ్రామంలో చీరెళ్ళ కన్నయ్య అయనభార్య లక్ష్మీకాయమ్మ గార్లకు చెందిన షెడ్యూలు ఆస్తులు ఇల్లు, ఖాళీస్థలము పై వారు చనిపోయినందున నాకు సంపూర్ణ హక్కుకలిగియున్నది. సదరు యింటిని ఖాళీస్థలమును చీరెళ్ళ రంగయ్య అమలాపు అమ్మజూపుచున్నారని తెలియుచున్నది. సదరు రంగయ్యగారికి ఏవిధమైన హక్కులులేవు. అట్టి విక్రయ అగ్రిమెంట్లుగాని విక్రయములు గాని, తాకట్టులుగాని చెల్లనేరవు.

షెడ్యూలు

నెల్లూరు డి॥ రి॥, ఇందుకూరుపేట సబ్ రిజిస్ట్రేషన్- కోటపల్లి గూడూరు మండలము- పేరూరు గ్రామంలో ఇల్లు, ఖాళీస్థలము 75 అంకణములకు హద్దులు- (తూ) దరణికోట కృష్ణయ్య (ద) తిరుమూరు నారసింహారెడ్డి (ప) పల్లికు రోడ్డు (ఉ) మాగుంట రామిరెడ్డి. ఈ యింటికి మధ్య దారి.

ఇట్లు
చీరెళ్ళ వెంకటరామానుజం

కావలి డి॥ ము॥ కోర్టులో

S. C. No. 173/90

విజయశ్రీ టెక్స్‌టైల్స్, కావలి. ప్రొప్రయిటర్ లై పార్టనర్స్ .వాదులు

Vs.

పొలిరెడ్డి ముద్దుక్రిష్ణయ్య, డోర్ నెంబరు 26/449, పోస్టల్ కాని. నెల్లూరు.

-ప్రతివాదులు ఆనువారికి

ఈ నెంబరున వారి మీపయిన దావా దాఖలుచేసియున్నందుకు నీకు నోటీసు నిమిత్తం 28-8-91 తేదీకి వాయిదా వేయబడియున్నది. ఆదినం పగలు 10-30 గంటలకు పై కోర్టువారి యెదుట నీవు హాజరయి ఆక్షేపణలు తెలుపుకోవలెను లేని యెడల నీ పరోక్షమందు యక్సుపార్టీగా తీర్మానించబడును.

—యం. ఈశ్వరప్రసాద్
అడ్వకేటు, కావలి

ఒంగోలు అడిషనల్ జిల్లా జడ్జి కోర్టులో

O. P. No. 395/89

షేక్ అబ్దుల్ రహమాన్ .పిటిషనరు

Vs

దాసరి కృష్ణమూర్తి వగయిరాలు

.రెస్పాండెంట్లు

To.

దాసరి కృష్ణమూర్తి (ఆర్.1) నెల్లూరు

పై నంబరు ఓ పి లో పిటిషనర్ 1వ రెస్పాండెంట్ పైన నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో మీ నోటీసు నిమిత్తం 1-4-91 కి వాయిదా అయివున్నది కావున నీకు ఏమైన ఆక్షేపణలు వున్నయెడల 1-4-91 తేది ఉదయం 10-30 గంటలకు పై కోర్టువారి యెదుట స్వయముగా కాని, వకీలుద్వారా కాని తెలియచేసుకొనవలెయును లేనియెడల నీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియచేయడమైనది.

—కె. నరసింహారావు, అడ్వకేటు

పినాకినీతీరం

(2 వ పేజీ తరువాయి)

[illegible] అప్పటికు [illegible] చెప్పుకోట పాడిన 'ప్రోహిబిషన్' బుద్ధి చెప్పమనేసుకోవాల్సి వచ్చింది, ఒకటి ప్రధాని అయి [illegible] పాటించుకోగల్గామనే సంతృప్తి మిగిలింది. మధ్యలో పిడివోట్లా ఒకే దేశము, ఒక ప్రజాలు [illegible]. అతివేగంగా కదదానిని క్రిందకిలాగింది [illegible] శ్రీ పి. వి. [illegible] ప్రజలను నమ్ముతున్న అప్పటి ముఖ్యమంత్రి మహాఘన విఫలమయ్యారు.

వి. పి. సింగ్ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం మండల్ కమిషన్ రిపోర్టుతో దేశంలో మంటలు పెడితే, బి. జె. పి. అద్వానీ అయోధ్య రథయాత్రతో మత కల్లోలం చెలరేగించారు. మొత్తం, [illegible] కల్లోలాలు షరామామూలే.

. . .

రాష్ట్రానికివస్తే ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి వ్యక్తిగత ఆరోగ్యాన్ని కుదుటపర్చుకోగలిగారు గాని, పదవిని కాపాడుకోలేకపోయారు. రాష్ట్ర రాజధానిలో [illegible] మతకలహాలు, నగ్జలైట్ల [illegible] ఆయన హయాంలోనే జరిగాయి. ఏడేళ్ళ అరణ్యవాసానంతరం అధికారానికి రాగలిగిన కాంగ్రెస్ ఆయుష్షు క్షీణగతికారనే అపవాదుకు ఆయన గురికావలసివచ్చింది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులైన శ్రీ వి. హనుమంతరావుకు అదిరిపడే కూడాకాదు, [illegible] ప్రమోషన్!

. . .

జిల్లా [illegible] ఆంధ్రప్రదేశ్ అవతరణానంతరం తొలిసారిగా జిల్లాకు ముఖ్యమంత్రిత్వాన్ని ప్రసాదించినది 'ప్రమోద'. శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రి కాగలిగారు. ఇది జనార్ధనరెడ్డికి వచ్చినపదవికాదు; కష్టాలు, నష్టాలు, [illegible], అవమానాలు, [illegible] అన్నిటినీ సహించి పార్టీ నాయకత్వాన్ని త్రికరణశుద్ధిగా సేవించిన ఒక [illegible] కాంగ్రెస్ కార్యకర్తకు లభించిన గౌరవం, బహుమతి! సమర్థుడనేవారు, అందరికీ అందుబాటుగా వుంటున్నాడనేపేరు తెచ్చుకోవడం జిల్లాకు గర్వకారణం. స తోషహేతువు!

ఒక విశేషం-సంవత్సర కాలంలో శ్రీ జనార్ధనరెడ్డి వ్యవసాయమంత్రిగా, ఉన్నత విద్యామంత్రిగా, కడకు ముఖ్యమంత్రిగా జిల్లాలో పర్యటించడం చెప్పుకోదగిన విశేషమేమరి!

[illegible] ఏమో జనార్ధనరెడ్డి, శ్రీనివాసులురెడ్డిగారలలో ఒకరుమాత్రమే ప్రాభవంలో వుండగల్గుతున్నారు. జనార్ధనరెడ్డిని పాలకానికి [illegible] కాంపు పోపులో అంతిమ ఓటమి శ్రీనివాసులురెడ్డి గారిదే అయింది. జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రిత్వాన్ని అధిష్టించడం, శ్రీనివాసులురెడ్డికిమామూలు మంత్రిత్వం కూడా లేకుండాపోవడం దీనికి నిదర్శనం. పార్టీలు మారినా, వర్గాలుమారినా, గొంతుమార్చినా శ్రీనివాసులురెడ్డి జీవితలక్ష్యం [illegible] [illegible] జనార్ధనరెడ్డి [illegible] ఎట్లాంటరావో, [illegible] స్థితికి శ్రీనివాసులురెడ్డి [illegible] శ్రీనివాసులురెడ్డికి [illegible] శత్రువు! ఈసారి ఈ విషయంలో శ్రీనివాసులురెడ్డికి సంబంధించి చెప్పదగిన ఆశ్చర్యకరమైన గొప్పవిషయం— ఇప్పటికీ ఆయన ప్రదర్శించిన సంయమనం, మౌనం!

రాజకీయాలనుండి దాదాపు రిటైర్ అయ్యాకనే [illegible] శ్రీ ఆనం సంజీవరెడ్డికి— [illegible] లేముగాని— రాజకీయ పునరోత్సాహం, [illegible] అధ్యక్షత లభించింది. ఆయన సీనియారిటీకి, హోదాకు చిన్నదే అయినా దాన్ని [illegible] [illegible] చెప్పారు. ఇందిరాటవరను స జీవ [illegible] పూర్తికాలాన్ని సంస్థ కార్యకలాపాలకు వినియోగిస్తున్నారు.

'ప్రమోద'లో ప్రారంభించిన కార్యవర్గ నిర్మాణాన్ని 'ప్రజోత్పత్తి'లో పూర్తి చేయగలరని ఆశించవచ్చు. జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రిత్వం జిల్లాకే ఆయన్ను ముఖ్యుణ్ణి చేసింది. పార్లమెంటు ఎన్నికల్లో జిల్లాలో తన కాంగ్రెస్ ఆధిపత్యాన్ని, ముఖ్యమంత్రి పదవిని [illegible] భారం ఆయనమీద పడింది!

తెలుగుదేశానికి సంబంధించి ఎన్. టి. రామారావు వచ్చిపోవడం మినహా ఆ పార్టీకి కొత్తగా సంపాయించుకున్న బలం లేదు; పోగొట్టుకున్న పదవులులేవు. [illegible] ఆనం రామనారాయణరెడ్డి అంటకూడా [illegible] ఆలోచనలో పడ్డారు. ప్రజోత్పత్తి ఎవరికైనా స్థాన చలనాలు, స్థాన భ్రష్టతలు కల్గిస్తుందేమో ఇప్పుడే ఎట్లా వూహించగలం?

'ప్రమోద'లో జిల్లా రాష్ట్ర నాయకత్వానికి ఎదిగింది. ముఖ్యమంత్రి మనవాడు; బి. జె. పి. రాష్ట్ర సమ అధ్యక్షుడు మనవాడు; పవనం [illegible] పేరుకు మాత్రం పార్టీలయినా జనతాదళ్ (ఎస్) అధ్యక్షుడు మనవాడు; టిడిపి అధ్యక్షుడు మనవాడు జిల్లాకు ప్రమోదాన్నిగూర్చే విషయమేకదా ఇది!

మనజిల్లావాళ్ళు విదేశాల్లో వందలమంది వున్నారు. చదువుకుంటున్నవారు, వుద్యోగాలు చేసుకుంటున్నవారు, స్థిరనివాసాలు ఏర్పరచుకున్నవారు. దేశాంతరం [illegible] అడుగుపెట్టిన వర్శిటీ [illegible] తలెత్తుగుతున్నాడు. ఈ సంవత్సరంలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి 88 ఏళ్ళ వయసులో అనుచరాళపాటు అమెరికాలో పర్యటించి, నూతనోత్సాహంతో తిరిగి వచ్చారు. వ్యవసాయమంత్రిగా శ్రీ జనార్ధనరెడ్డి సతీసమేతంగా అధికారికంగా [illegible] దర్శించి, అనధికారికంగా అమెరికాలో తిరిగి, అమెరికా కోడలిని సంపాయించుకొని లాభంగా స్వదేశం చేరారు.

. . .

జిల్లా ఈ సంవత్సరం ఇద్దరు స్వాతంత్ర్యయోధులను కోల్పోయింది. ''అతిథిమర్యాదకేసేస్వతంత్రతంకూడాలేని వుద్యోగం నాకువద్దు'' అని కోటవోయారు గ్రామమునసబుగిరీకి తాపీనా మా గోకి, [illegible] మొహాన పారవేసిన వీరుడు [illegible] వెంకటనారాయణరెడ్డి [illegible] స్వాతంత్ర్యోద్యమంలో [illegible] రెండుసార్లు మద్రాసు శాసనసభ్యులైనారు. [illegible] రెండుసార్లు [illegible] వెంకటగిరి న్యాయవాది. మరో స్వాతంత్ర్య యోధుడు [illegible] [illegible] రెండు [illegible] ఆ కష్టంలో ఆగ్రహం అంతరించినట్లే. ఇప్పుడు లోగోతంగా మనజిల్లా [illegible] వోపవృగాని నెల్లూరియుడుగానే పరిగణింపబడినా, [illegible] మంత్రిత్వాన్ని నెరపిన బెజవాడ గోపాలరెడ్డిగారు కాంగ్రెస్సుకెందారు [illegible] ఒక పాత పాత రాజకీయవాదిని కోల్పోయింది.

తెలిసినవాళ్ళ విషయం ప్రస్తావించుకుంటాముగాని, తెలియకుండా మృతిచెందినవాళ్ళెందరో వుంటారు.

'ప్రమోద'కు సంబంధించి చెప్పదగిన అంశాలు ఎన్నోవున్నాయి. కాని రాజకీయాంతోనే ముగిస్తాను. మొలానికి పాత సంవత్సరం చివరి మూడునెలలు రాజకీయంగా గొడవలు గందరగోళాలేవీలేకుండా ప్రశాంతంగా, ప్రమోదంగా గడచిపోయిందనే చెప్పాలి!

[illegible]

జమీన్ రైతు చందా	
సంవత్సరం చందా	రూ. 75-00
ఆరు నెలలకు	రూ. 40-00
విడి ప్రతి	రూ. 1-50

ప్రార్థన



1933 - 1991

నా తండ్రిగారు

డా. నేదురుమల్లి వీరరాఘవరెడ్డి

అడిషనల్ డైరెక్టర్ అనిమల్ హస్బెండ్రీ

23-2-91 న పరమపదించినారు.

వారి పవిత్రాత్మకు పరలోకంలోనైనా

పరిశాంతిని కల్గించాలని పరమాత్మను ప్రార్థిస్తూ...

నేదురుమల్లి సురేంద్రనాథ్ రెడ్డి-కుమారుడు

సౌభాగ్యలక్ష్మి (భార్య) సుమలత (కోడలు)

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore